ప్రజాశక్తి
మంగళవారం 8 ఏప్రిల్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

గ్యాస్ సిలిండర్‌పై రూ.50 పెంపు

- ఎన్నికల తరువాత మళ్లీ బాదుడు ప్రారంభం
- ఉమ్మడి జిల్లాలో 16 లక్షల మంది వినియోగదారులకు భారం
- ఏటా రూ.96 కోట్ల భారానికి అవకాశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

వంట గ్యాస్ ధరలను సిలిండర్‌కు రూ.50 పెంచుతూ కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. ఎల్‌పిజి సిలిండర్ 14.2 కిలోల సిలిండర్ ధర పెంపు మంగళవారం నుంచి అమలులోకి రానుంది. 2014 నుంచి 2023 వరకు ఎడాపెడా గ్యాస్ ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల ముందు 2023లో ఒకసారి రూ.200, 2024 జనవరి ప్రాంతంలో రూ.50 తగ్గించారు. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.826గా ఉంది. దీనిపై డెలివరీ ఛార్జీలు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇంటికి వచ్చే సరికి రూ.860 చెల్లించాల్సి వస్తోంది. తాజాగా కేంద్రం పెంచిన ధరతో అసలు ధర రూ. 876కి పెరగనుంది.

ఉమ్మడి జిల్లాలో మొత్తం 16 లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు ఉండగా ఒక్కొ సిలిండర్‌పై నెలకు రూ.50 చొప్పున రూ.8 కోట్లు, ఏడాదికి రూ.96 కోట్ల భారం మోపనున్నారు. సార్వత్రిక ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈసారి పేదలకు కేటాయించిన ఉజ్వల లబ్ధిదారులకు కూడా మినహాయింపు ఇవ్వకుండా ధర పెంపును వారికీ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదే తరుణంలో సోమవారం మధ్యాహ్నం పెట్రోలు, డీజిలుపై రూ.2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచిన కేంద్ర ప్రభుత్వం ఈ పెంపు ప్రభావం వినియోగదారులపై ఉండదని ప్రకటించింది. అయితే త్వరలో పెట్రోలు, డీజిలు ధరల పెంపునకు ఈ పెంపు ఒక సంకేతమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కుక్కల బెడదపై కౌన్సిల్‌లో గలభా

- నాలుగేళ్ల నిర్లక్ష్యమే ఈ దుస్థితికి కారణం : టిడిపి, జనసేన
- ప్రత్యేక సమావేశానికి నిర్ణయం - బాలుని మృతికి కౌన్సిల్ సంతాపం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరపాలక సంస్థ ప్రత్యేక సమావేశంలో కుక్కల బెడదపై విస్తృతంగా చర్చించారు. సమావేశానికి ఇన్‌ఛార్జి మేయర్ సజీల అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభం కాగానే టిడిపి, వైసిపి సభ్యులు ఆదివారం స్వర్ణ భారతి నగర్‌లో కుక్కల దాడిలో బాలుడు ఐజాక్ మృతి ఘటనను ప్రస్తావించి చర్చకు పట్టుబట్టారు. చర్చ ప్రారంభం ముందు బాలుడి మృతికి సమావేశం ఒక్క నిమిషం మౌనం పాటించింది. గుంటూరులో కొంత కాలంగా నిలిచిపోయిన కుక్కల నియంత్రణను తిరిగి ప్రారంభించామని, మంగళవారం ఈ చర్యలు వేగవంతం చేస్తామని కమిషనర్ పి.శ్రీనివాసులు వివరణిచ్చారు. అధికారులు తీసుకుంటున్న చర్యలపై చర్చకు డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు పట్టుబట్టారు. టిడిపి, జనసేన సభ్యులు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టలేదని, వైసిపి ప్రభుత్వం ఒక్కరోజు కూడా ఈ అంశంపై దృష్టి సారించలేదని కార్పొరేటర్లు సాంబిరెడ్డి, స్మిత పద్మజ, వేముల పల్లి శ్రీరాం ప్రసాద్, వరప్రసాద్, చిష్టి తదితరులు ఆరోపించారు. దీంతో సమావేశంలో కాసేపు గందరగోళంతోపాటు టిడిపి, వైసిపి సభ్యుల మధ్య వాగ్వాదం తలెత్తింది. కుక్కలను ఎప్పటిలోగా నియంత్రిస్తారో చెప్పాలని అన్ని పార్టీల కార్పొరేటర్లు పట్టుబట్టారు. ప్రస్తుతం నగరంలో 31,389 కుక్కలు ఉన్నట్లు గుర్తించామని, వీటిల్లో నాలుగు వేల వరకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేశామని, మిగతా వాటికి డిసెంబరులో పూర్తి చేస్తామని పశు వైద్య అధికారి వెంకటేశ్వరరావు వెల్లడించారు. కుక్కలు కరిచి చనిపోయిన ఘటన ఇది రెండోదని, నిత్యం పదుల సంఖ్యలో ఆస్పత్రుల పాలవుతున్నారని డైమండ్ బాబు అన్నారు. టిడిపి కార్పొరేటర్ స్మిత పద్మజ మాట్లాడుతూ గత కొన్ని సమావేశాల్లో తాను కుక్కల బెడద గురించి మాట్లాడినా చర్యలు తీసుకోలేదన్నారు. జనసేన సభ్యులు సంకురు శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను నాలుగేళ్లుగా ప్రతి సమావేశంలోనూ

▶ 2లో

టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం.. సమావేశంలో ఇన్‌ఛార్జి మేయర్, కమిషనర్ (ఇన్‌సెట్)

సిమెంట్ ఫ్యాక్టరీలకు పల్నాడు కలెక్టర్ ఆదేశాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చెట్టినాడ్, భవ్య సిమెంట్స్ సంస్థలు స్థానికుల సమస్యలు పరిష్కరించి యథేచ్ఛగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పారిశ్రామిక అభివృద్ధి కారణంగా నష్టపోతున్న వారి ప్రయోజనాలు కూడా అంతే ముఖ్యమని చెప్పారు. దాచేపల్లి మండలంలో సిమెంట్ ఫ్యాక్టరీల కారణంగా సమస్యలు ఎదుర్కొంటున్న తక్కెళ్లపాడు, పెదగార్లపాడు, తంగేడ గ్రామసుల డిమాండ్లు పరిష్కరించి ఫ్యాక్టరీలు తిరిగి

▶ 2లో

ఉత్తమ ప్రదర్శనగా 'నాన్న నేను వచ్చేస్తున్నా'

బహుమతుల ప్రదానం చేసిన సినీ నటులు అజయ్ ఘోష్ తదితరులు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులో మూడ్రోజులపాటు నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం 22వ జాతీయస్థాయి నాటిక పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. 10 నాటికలను ప్రదర్శించగా విజేతల ఎంపికకోసం 15 మంది న్యాయ నిర్ణేయితలు పరిశీలకులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రదర్శనగా అమృత లహరి థియేటర్స్ వారి 'నాన్న నేను వచ్చేస్తున్నా' నాటిక నిలిచింది. ఇదే నాటికకు ఉత్తమ రచయిత, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటీనటుల బహుమతులు వరుసగా దక్కడం విశేషం! ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా 'నా శత్రువు' నాటిక నిలవగా ఇదే నాటికకు ఉత్తమ సంగీత దర్శకుడు, ఉత్తమ నటి, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ సహాయ నటి బహుమతులు దక్కాయి. ఉత్తమ తృతీయ ప్రదర్శనగా 'జనరల్ బోగీలు' ఎంపికవగా, ఉత్తమ నటీనటులకు వ్యక్తిగత

▶ 2లో

నాన్న నేను వచ్చేస్తున్నా నాటిక బృందానికి బహుమతిని ప్రదానం చేస్తున్న శల్లింగంపల్లి ఎమ్మెల్యే అరేకపుడి గాంధీ

కొనసాగుతున్న వర్షాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అకాల వర్షాలు కొనసాగుతున్నాయి. సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో భారీగా, మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. గాలి, వాన, పిడుగుల వల్ల పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చెట్లు విరిగి నేలకూలాయి. తాడికొండ, తుళ్లూరు, అమరావతి, మంగళగిరి, తాడేపల్లి, పెదకాకాని, గుంటూరు, ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, గుంటూరు రూరల్, పెదకాకాని, చేబ్రోలు తదితర మండలాల్లో మోస్తరుగా వర్షం కురిసింది. తాడికొండ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వాన నేపథ్యంలో పొలాల్లోని మిర్చి పంట తడిసిపోతుందని రైతులు ఉరుకులు, పరుగులు పెట్టారు. అయినా కొన్నిచోట్ల కల్లాల్లో ఆరబోసిన మిర్చి తడిసిపోయింది. గుంటూరు మిర్చి యార్డులో కూడా కొన్ని బస్తాలు తడిశాయి. ఈదురు గాలులకు పండ్లతోటల్లో కోతకు సిద్ధంగా ఉన్న పండ్లు రాలిపోయాయి. అరటి, బొప్పాయి, మామిడి తదితర పంటలకు నష్టం వాటిల్లింది.

జీతాలివ్వకుంటే భిక్షాటనే

రాజధాని పారిశుధ్య కార్మికుల నిరసన - పలుచోట్ల సంఘీభావ ప్రదర్శనలు

ప్రజాశక్తి - తుళ్లూరు, మంగళగిరి రూరల్

పెండింగ్ జీతాలు చెల్లించకుంటే కుటుంబాలతో కలిసి విజయవాడలో భిక్షాటనకు రాజధాని అమరావతి ప్రాంత పారిశుధ్య కార్మికులు సిద్ధంగా ఉన్నారని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు స్పష్టం చేశారు. ఫిబ్రవరి, మార్చి నెల జీతాలు చెల్లించలేదని, కార్మికులు ఎలా బతకాలని ప్రశ్నించారు. ఈ అంశంపై సోమవారం రాజధాని ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు నిరసనలు చేపట్టారు. ఇందులో భాగంగా తుళ్లూరు, అనంతవరం, మంగళగిరి మండలం నవులూరు, ఎర్రబాలెం, నిడమర్రు, బేతపూడి నిరసనల్లో రవి మాట్లాడుతూ జీతాలు రాక కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నా పాలకులు, అధికారులు పట్టించుకోరా? అని

▶ 2లో

తుళ్లూరులో పారిశుధ్య కార్మికుల నిరసన..

రూ.2.50 కోట్ల అప్పు చేసి ఎరువుల వ్యాపారి పరారీ

ప్రజాశక్తి - మాచర్ల

హామీపత్రం (అగ్రిమెంట్) రాసిమరీ అప్పులు తీరుస్తానని నమ్మకంగా చెప్పిన ఎరువుల వ్యాపారి అనంతరం పరారవడంతో మండల పరిధిలోని తాళ్లపల్లి రైతులు న్యాయం కోసం తహశీల్దార్ కిరణ్‌కుమార్, రూరల్ సిఐ నఫీజ్ బాషాకు సోమవారం మొరపెట్టుకున్నారు. రైతులు తెలిపిన వివరాలు ప్రకారం.. తాళ్లపల్లిలోని ఎరువుల వ్యాపారి నాళం అమర నాగేశ్వరరావుకు గ్రామానికి చెందిన సుమారు 100 మంది రైతులు పంట రూపంలో కొందరు, నగదు రూపంలో మరి కొందరు రూ.2.50 కోట్ల వరకు అప్పులిచ్చారు. నాగేశ్వరరావు తనకు ఉన్న అప్పుల గురించి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి తనకు తాళ్లపల్లిలో ఉన్న సెలాలు, పొలాలను మీరు తీసుకుని పూర్తి పరిష్కారం చేసుకోవాలని ఒప్పందం చేసుకున్నాడు. ఈ మేరకు శనివారం అగ్రిమెంట్ రాసుకుని సదరు అగ్రిమెంట్ మేరకు సోమవారం రిజిస్ట్రేషన్ చేయించుకునేలా మాట్లాడుకున్నారు. ఎరువుల వ్యాపారి ఇస్తానని చెప్పిన ఆస్తుల విలువ సుమారు రూ.60 లక్షల వరకు

▶ 2లో

ఫిర్యాదు చేసేందుకు వచ్చిన రైతులు

రైల్వే డిఆర్ఎంగా సుదేష్ణసేన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నూతన డిఆర్ఎం సుదేష్ట సేన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎం.రామకృష్ణ

గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజరుగా సుదేష్ట సేన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పట్టాభిపురం డిఆర్ఎం కార్యాలయంలో ప్రస్తుత డిఆర్ఎం ఎం.రామకృష్ణ నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ రైల్వే ఎకౌంట్స్ సర్వీసు అధికారిగా గణాంక విభాగంలో కీలక పాత్ర పోషించిన ఆమెకు డిఆర్ఎంగా అవకాశం దక్కింది. ఢిల్లీలోని కేంద్ర రైల్వే శాఖలో చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసరుగా పనిచేశారు. రైల్వే గణాంక విభాగంలో పలు సంస్కరణలు అమలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వేలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకుకృషి చేస్తానని తెలిపారు. ఇప్పటి వరకు పనిచేసిన రామకృష్ణ కేంద్ర కార్యాలయానికి బదిలీ అయ్యారు.

విజ్ఞాన యాత్రలో పాల్గొన్న విద్యార్థులు

విజ్ఞాన యాత్రలు సృజనాత్మకతను వెలికి తీస్తాయి

ప్రజాశక్తి-గుంటూరు

విజ్ఞాన, విహార యాత్రలు విద్యార్థులతో సృజనాత్మకతను వెలికి తీస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక అన్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం నిర్వహించిన విజ్ఞాన విహారయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో జిల్లా వ్యాప్తంగా వంద మంది విద్యార్థులు, వారి గైడ్ టీచర్లు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీలక్ష్మి పర్యవేక్షణలో విద్యార్థులు కొండవీడు కోటను సందర్శించారు. తొలుత విజ్ఞాన యాత్ర బస్‌ను డిఇఒ స్థానిక స్టాల్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా కొండవీడు ప్రాంతం చరిత్ర, కొండవీడు కోట, కత్తుల బావి విశేషాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గుంటూరు ఉపవిద్యాశాఖాధికారి జి. ఏసురత్నం, డి.సి.ఇ.బి సెక్రటరీ తిరుమలేష్, ఉర్దూ డి.ఐ ఖాసీం, జి.సి.డి.ఓ సుజాత, జగదీష్ పాల్గొన్నారు.

తాడేపల్లి సీతానగరంలో హత్య

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సీతానగరం, రైలు బ్రిడ్జి సమీపంలో ఇట్ట వర్ధన్ (22) దారుణ హత్యకు గురయ్యాడు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో జరిగిన ఈ హత్య స్థానికంగా కలకలం రేపింది. మృతుడు వర్ధన్ తో పాటు తొత్తుక భరత్ తదితరులు ఇటీవల ఉత్తర్ ప్రదేశ్‌లో జరిగిన కుంభమేళాకు వెళ్లారు. అక్కడ మాట మాట పెరిగి భరత్ ను వర్ధన్ విపరీతంగా కొట్టాడు. దీని మనసులో పెట్టుకొని భరత్ మరో యువకుడు కలిసి వర్ధన్ ఇంట్లోకి వెళ్లి విచక్షణారహితంగా కత్తితో పొడిచాడు. పెద్దగా కేకలు వేయటంతో స్థానికులు పొగై వెంటనే విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. మృతుడి వంటిపై నాలుగు కత్తి పోట్లు ఉన్నట్లు తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ రాజు తెలిపారు. మృతుడి అక్క రుద్రవీణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు లో నిందితుడు బొడ్డు వెంకటేశ్వర రావును పోలీసులు అరెస్టు చేశారు. సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి టిడిపి నాయకుడు బొడ్డు వెంకటేశ్వరరావు లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని అంగన్వాడీ టీచర్ తలతోటి స్వర్ణలత రూరల్ పోలీసులుకు ఫిర్యాదు చేయటంతో టిడిపి నాయకుడు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు వివిధ సెక్షన్ల కింద నమోదు చేశారు. విచారణ చేపట్టిన సత్తెనపల్లి డిఎస్పీ హనుమంతరావు వెంకటేశ్వరరావును ఆదివారం రాత్రి అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు డిఎస్పీ సోమవారం తెలిపారు.

బాలుడి కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం

చెక్కు అందచేసిన ఇన్‌ఛార్జి మేయర్ సజీల

సిఎం ఆదేశాలతో అధికారులు ఉరుకులు,పరుగులు

ఘటన పరిసరాల్లో వాహనాల్లోకి కుక్కల తరలింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు స్వర్ణ భారతి నగర్‌లో వీధి కుక్క దాడిలో మృతి చెందిన నాలుగేళ్ల బాలుడు కె ఐజక్ కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. సిఎం ఆదేశాలతో బాలుడి కుటుంబానికి సోమవారం నగర పాలక సంస్థ అధికారులు రూ.5 లక్షల చెక్కును సిద్ధం చేశారు. ఈమేరకు చెక్కును నగర ఇన్‌ఛార్జి మేయర్ సజీల అందచేశారు. అదనపు కమిషనర్ ఓబులేసు, కార్పొరేటర్లు కోవెలమూడి రవీంద్ర, స్మిత పద్మజ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు తదితరులు మేయర్ వెంట ఉన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ తలెత్తకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశాలతో నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సోమవారం ఉదయమే స్వర్ణభారతి నగర్ ప్రాంతంలో కుక్కలను లారీల్లోకి ఎక్కించారు. వాటికి పూర్తి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, వ్యాక్సిన్ వేయనున్నట్లు అధికారులు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ వీధి కుక్కల కుటుంబ నియంత్రణకు కృషి చేస్తుంటే కొంత మంది జంతు ప్రేమికుల పేరుతో తీవ్ర ఆటంకాలు సృష్టిస్తున్నారని, వారు ఇటువంటి ఘటనను చూసైనా తమ వైఖరి మార్చుకోవాలని కోరారు. స్వర్ణభారతి నగర్, ఇద్గా నగర్ పరిసరాల్లో అనధికార మాంస, చేపల

విక్రయాలు నిలిపివేస్తామని, అలాగే ప్రత్యేక పారిశుధ్య పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించామన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, కౌన్సిల్ టిడిపి ఫ్లోర్ లీడర్ కె.రవీంధ్ర, స్థానిక కార్పొరేటర్ బి.స్మిత పద్మజ, ఎస్ఎస్ సోమశేఖర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

కుక్కల బెడదపై కౌన్సిల్‌లో గలభా

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావిస్తున్నా అధికారులు కాలయాపన చేశారని అన్నారు. ఈ అంశంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కుక్కల నియంత్రణను అడ్డుకుంటున్న జంతు ప్రేమికులను కూడా సమావేశానికి పిలవాలని కార్పొరేటర్లు సంకురు శ్రీనివాసరావు, ఈచంపాటి ఆచారి, ఇ.వరప్రసాద్, బూసి రాజలత తదితరులు డిమాండ్ చేశారు. కుక్కలకు సంతాన నియంత్రణ సరిగా చేయని కారణంగానే పునర్ ఉత్పత్తి అధికంగా జరుగుతోందని అచ్చాల వెంకటరెడ్డి ఆరోపించారు. కేవలం చెవికి ట్యాగ్ వేసి ఆపరేషన్లు చేస్తున్నట్టు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలో కుక్కల నియంత్రణపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని ఇన్‌ఛార్జి మేయర్ సజీల హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ కుక్కలను పట్టుకునేందుకు వెళ్లిన కార్పొరేషన్ ఉద్యోగిపై దాడి చేసిన జంతు ప్రేమికుడు సురేష్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. తనకు సిఎం ఆఫీసు నుంచి ఫోన్ వచ్చిందని, అక్కడి సమీక్షకు వెళ్తున్నానని చెప్పి కమిషనర్ పి.శ్రీనివాసులు సమావేశం మధ్యలో వెళ్లిపోగా అదనపు కమిషనర్ చల్లా ఒబులేసు ఆధ్వర్యంలో అధికారులు చర్చల్లో పాల్గొన్నారు.

బడ్జెడ్‌ను వ్యతిరేకించిన వైసిపి... ఆమోదించిన టిడిపి

నగర పాలక సంస్థ బడ్జెట్‌ను ఇన్‌ఛార్జి మేయర్ సజీల ప్రవేశపెట్టారు. ఖర్చులు, జమలు కలిపి రూ.1018.23 కోట్ల అంచనాలతో ప్రతిపాదించిన బడ్జెట్‌లో అంత్య నిల్వ రూ.516.04 కోట్ల మిగులుతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అంకెలగారడీ అని, తప్పుల తడక అని వైసిపి సభ్యులు దుయ్యబట్టారు. వైసిపి సభ్యులు బూసి రాజలత, అచ్చాల వెంకటరెడ్డి, రోషన్, ఆచారి తదితరులు బడ్జెట్ తప్పుల తడకగా ఉందన్నారు. గత రెండేళ్లలో వచ్చిన ఆదాయం ఈ ఏడాది వచ్చేలా లేదన్నారు. కౌన్సిల్ అనుమతి లేకుండా ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఖర్చుపెట్టారని డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు ఆరోపించారు. 2021-22లో రూ.150 కోట్లకు పైగా డిపాజిట్లు ఉంటే ఇప్పుడు ఎంత ఉన్నాయని ప్రశ్నించారు. ప్రస్తుతం రూ.45 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని గణాంకశాఖ అధికారి తెలిపారు. కార్పొరేషన్ అధికారులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1018.23 కోట్ల అంచనాలతో బడ్జెట్ రూపొందించినా అభివృద్ధి పనులకు కేవలం రూ.70 కోట్లు మాత్రమే కేటాయించారని డైమండ్ బాబు విమర్శించారు. నిబంధనల ప్రకారం రూ.187 కోట్లు అభివృద్ధి పనులకు కేటాయించాల్సి ఉన్నా రూ.70 కోట్లు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. సాధారణ నిధులు రూ.169 కోట్లు కేటాయించినట్టు చూపినా ఇందుకు తగిన గణాంకాలు లేవన్నారు. కేటాయింపులు, ఖర్చులు, జమలకు పొంతన లేదన్నారు. వివిధ పథకాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే నిధులను కూడా ఆదాయంగా చూపడం తగదన్నారు. అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇచ్చేలా చూస్తామని, సవరణలు, మార్పులు మళ్లీ చేయవచ్చని, బడ్జెట్‌ను ఆమోదించాలని కోవెలమూడి రవీంద్ర అన్నారు. అయితే తాము వ్యతిరేకిస్తున్నామని వైసిపి సభ్యులు ప్రకటించారు. తరువాత బడ్జెట్‌ను ఆమోదించినట్టు ఇన్‌ఛార్జి మేయర్ సజీల ప్రకటించారు.

ఉత్తమ ప్రదర్శనగా 'నాన్న నేను వచ్చేస్తున్నా'

(మొదటి పేజీ తరువాయి)

బహుమతులు లభించాయి.

బహుమతులను సినీనటుడు అజయ్ ఘోష్, తెలంగాణలోని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధర్‌రావు, టీవీ నటుడు నాయుడు గోపి, హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత పోపూరి రవి మారుతి, వేదిక సంస్థ కార్యదర్శి జెవి మోహన్‌రావు అందజేశారు. కార్యక్రమంలో కళానిలయం అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు, అరుణకుమారి దంపతులు, కార్యదర్శి ముత్తవరపు రామారావు, నూతలపాటి కాళిదాసు, ముత్తవరపు పద్మారావు పాల్గొన్నారు.

వివిధ విభాగాల్లో బహుమతుల వివరాలు..

ఉత్తమ రంగాలంకరణ : చిగురు మేఘం, ఉత్తమ ఆహార్యం : నాన్న నేను వచ్చేస్తా, ఉత్తమ నటీనటులు: సోమిశెట్టి అమృత వర్షిణి (నాన్న నేను వచ్చేస్తా), కావూరి సత్యనారాయణ (చిగురు మేఘం), సురభి ప్రభావతి (జనరల్ బోగీలు), గంగోత్రి సాయి (విడాకులు కావాలి), జ్యోతి రాణి (నా శత్రువు) నిలిచారు. ఉత్తమ సహాయ నటులు : నడింపల్లి వెంకటేశ్వర్లు (కిడ్నాప్), వసంత యామిని (విడాకులు కావాలి), నాగరాణి (చిగురు మేఘం), సునయన, వడ్డాది సత్యనారాయణ (నా శత్రువు) దక్కించు కున్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీలకు పల్నాడు కలెక్టర్ ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించే విషయమై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. భూములు కోల్పోయిన వారికి, స్థానికులకు ఉపాధి కల్పించేందుకు చెట్టినాడ్, భవ్య సంస్థలు ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బందికి వారం రోజుల్లోగా శాశ్వత ఉద్యోగులుగా నియామక పత్రాలు అందించాలన్నారు. ఫ్యాక్టరీల నుంచి వెలువడే దుమ్ము కారణంగా దెబ్బతింటున్న పంటలు, మైనింగ్ కారణంగా దెబ్బ తిన్న ఇళ్లకు పరిహారం అందించాలన్నారు. ఫ్యాక్టరీల కార్యకలాపాల కారణంగా ప్రభావితమవుతున్న వ్యవసాయ భూములను సిమెంట్ సంస్థలే కొనుగోలు చేయడం లేదా లీజుకు తీసుకోవడం ద్వారా రైతులకు న్యాయం చేయాలని చెప్పారు. ఫ్యాక్టరీలలో కనీసం 33 శాతం పచ్చదనం ఉండేలా మొక్కలను పెంచాలన్నారు. ప్రభావిత గ్రామాల్లో తాగునీటి సరఫరా వంటి కనీస అవసరాల కోసం రూ.కోటికి తగ్గకుండా సిఎస్ఆర్ నిధులు వెచ్చించాలన్నారు. భవ్య సిమెంట్స్ వారి ఫౌండేషన్ ఆధ్వర్యంలోని డీఏవీ పాఠశాలను రేపటినుంచి ప్రారంభించకుంటే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో మురళి, గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, సామాజిక కార్యకర్త సిరిమామిళ్ల వెంకటేశ్వరరావు, చెట్టినాడ్, భవ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రూ.2.50 కోట్ల అప్పు చేసి ఎరువుల వ్యాపారి పరారీ

(మొదటి పేజీ తరువాయి)

ఉండవచ్చునని రైతులు తెలిపారు. అయితే సోమవారం ఉదయం నుండి నాగేశ్వరరావు కనిపించటం లేదని, ఇంటికి తాళం వేసి ఉందని, మొబైల్‌కు ఫోను చేస్తే పలకటం లేదని రైతులు వాపోతున్నారు. తమకు ఇచ్చిన అగ్రిమెంట్‌లోని భూములను, ఇతర ఆస్తులను ఇతర బాకీలకు అడ్డం పెట్టకుండా, నాగేశ్వరరావు వాటిని ఇతరులకు అమ్మకుండా తమకు వచ్చే కొద్దిపాటి మొత్తంకు అన్యాయం చేయకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కిరణ్‌కుమార్, రూరల్ సిఐ నఫీజ్‌బాషాకు విన్నవించారు.

జీతాలివ్వకుంటే భిక్షాటనే

(మొదటి పేజీ తరువాయి)

నిలదీశారు. వేసవి తీవ్రత పెరుగుతున్న దష్ట్యా కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని, తెల్ల టోపీలు, కాటన్ టవల్స్, తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు

అందజేయాలన్నారు. కార్మికులకు హామీ మేరకు అమరావతి సామాజిక పింఛనను పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులకు ఇస్తున్న విధంగా ఇక్కడి వారికీ రూ.21 వేలు జీతం ఇవ్వాలన్నారు. నాయకులు ఎం.భాగ్యరాజు, ఒ.రామారావు, టి.ఆదిలక్ష్మి, ఏడుకొండలు, శివకోటి, మేరీ, నాగమణి, శివ నాగేంద్రం, రజిని, శిరీష పాల్గొన్నారు.

ప్రజాశక్తి తాడేపల్లి, తాడేపల్లి రూరల్ : రాజధాని పారిశుధ్య కార్మికులకు సంఘీభావంగా తాడేపల్లిలోని కృష్ణణి గుడి వద్ద, తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామంలో పారిశుధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వర్లు, కామాక్షి, సతీష్, ఈశ్వరమ్మ, మస్తాన్, పి.కృష్ణ, సుధాకర్, మహేష్, ఎబేద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు: రాజధాని పారిశుధ్య కార్మికుల ఫిబ్రవరి, మార్చి నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని, ప్రతి నెలా క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలని, మున్సిపల్ కార్మికులవలె రాజధాని పారిశుధ్య కార్మికులకు కూడా రూ.21వేలు జీతం అమలు చేయాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు డిమాండ్ చేశారు. రాజధాని పారిశుధ్య కార్మికులు ఆందోళనకు సంఘీభావంగా గుంటూరులో మున్సిపల్ కార్మికులు నిరసన తెలపగా ముత్యాలరావు మాట్లాడుతూ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను 60 సంవత్సరాలు నిండాయని విధులకు నిలుపుదల చేశారని, వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు కె.శివయ్య, కె.శౌరమ్మ, పి.సామ్రాజ్యం, ధనలక్ష్మి, ఏసుబాబు, చెంచయ్య, యల్లయ్య, సుజాత, నిర్మల, బి.పిచ్చమ్మ పాల్గొన్నారు.

ఘనంగా మోదుగుల పాపిరెడ్డి అంత్యక్రియలు

పలువురు నేతల నివాళి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డి తండ్రి, ప్రముఖ సోషలిస్టు నాయకుడు, న్యాయవాది మోదుగుల పాపిరెడ్డి (87) పార్థీవ దేహానికి రెడ్డిపాలెం శ్మశాన వాటికలో సోమవారం అంత్యక్రియలు జరిగాయి. రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పాపిరెడ్డి కుటుంబ సభ్యులు మోదుగుల వాసుదేవ రెడ్డి, వేణుగోపాలరెడ్డి పాపిరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని శాస్త్రోక్తంగా క్రతువును జరిపించారు. అంతకు ముందు ఎమ్మెల్యే దూళ్లిపాళ్ల నరేంద్ర, ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, చంద్రగిరి ఏసురత్నం, లేళ్ల అప్పిరెడ్డి, మర్రి రాజశేఖర్, భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి అంబటి రాంబాబు, నగర డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు, పారిశ్రామిక వేత్త బొమ్మిడాల కృష్ణమూర్తి, వైసిపి నాయకులు నిమ్మకాయల రాజనారాయణ, బత్తుల బ్రహ్మానందరెడ్డి, బిజెపి నాయకులు వల్లూరి జయ ప్రకాష్, పాపిరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

మహారాజశ్రీ గురజాల సివిల్‌జడ్జి (సిడి) వారి కోర్టులో
ఐ.పి. నెం. 11/2025

బిట్వీన్
గొల్లపల్లి శ్రీనివాసరావు .... పిటీషనరు
వర్సెస్
1) కాసరబాద్ ఛాయమ్మ వగైరాలు ... రెస్పాండెంట్లు

రెస్పాండెంట్లు :
1) కాసరబాద్ ఛాయమ్మ, భర్త : అంకమ్మరావు, పిడుగురాళ్ళ గ్రామం మరియు మండలం.
2) శివరాత్రి మహేంద్ర తండ్రి : శ్రీనివాసరావు, గంగిరెడ్డిపాలెం గ్రామం, మాచవరం మండలం.
3) షేక్ ఖాన్ సైదా, తండ్రి చిన్న ఇమాంస, గంగిరెడ్డిపాలెం గ్రామం, మాచవరం మండలం.
4) గొల్లపల్లి కృష్ణారావు, తండ్రి రాములు, గంగిరెడ్డిపాలెం గ్రామం, మాచవరం మండలం.
5) నాగార్జున నాగమ్మ, భర్త: శ్రీనివాసరావు గంగిరెడ్డిపాలెం గ్రామం, మాచవరం మండలం.

పిటీషను పరిహారములను కోరుతూ పిటీషనరు మీపై కేసు దాఖలు చేసియున్నాడు. సదరు వాయిదాతేది ది. 29-4-2025న కలదు. సదరు వాయిదాకు మీరు పై కోర్టులో హారజై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(బైఆర్డర్ ఆఫ్ కోర్ట్)

వాయిదాతేది : 29-4-2025

డి.చెన్నయ్య,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : 9440214833

మహారాజశ్రీ సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓ.యస్ . నెంబర్ 643/2013

బిట్వీన్
నల్లబోతుల పద్మావతి భర్త అంకమ్మరావు
వడ్డవల్లి, సత్తెనపల్లి పట్టణం. ... పిటీషనర్/వాది
అండ్
1 నల్లమేకల అనూషా భర్త రమేష్
రెసిడెంట్ వడ్డవల్లి, సత్తెనపల్లి పట్టణం
2 అన్నపురెడ్డి రమణ భర్త శ్రీనివాసరావు
రెసిడెంట్, భావనాఋషినగర్, వడ్డవల్లి
సత్తెనపల్లి పట్టణం ... రెస్పాండెట్స్/ప్రతి వాదులు

పై నెంబర్ గల దావాలో మీరు ప్రతివాదులుగా వున్నారన్నీ మీలోని 1,2,వారులు అనేక పర్యాయములు పై కోర్టు వారు నోటీసులు పంపినప్పటికీ మీరు సదరు నోటీసులను తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీయొక్క హాజరు నిమిత్తం ది.23-04-2025 తేదీకి వాయిదా వేసి యున్నారు. వాయిదా రోజున ఉదయం 10-30 గం.లకు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరైమీయొక్కఆక్షేపణలుతెలుపకోవలెను.లేనియెడల శ్రీ కోర్టు వారు మీపై పరోక్షంగా తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ: 23-04-2025.

అంకాళ్ళ వెంకటేశ్వర్లు
వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.
సెల్ నెం 9059787848

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 488/2021

గోతం లక్ష్మమ్మ .. వాది
వర్సస్
బింగి కాశయ్య .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా
బింగి కాశయ్య తండ్రి వెంకటయ్య,
హిందూ, రిటైర్డ్ సిఆర్.పి.ఎఫ్,
వయస్సు సుమారు 55 సం.లు,
3వ వార్డు,గలిజెరుగుళ్ల గ్రామం,
బెస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం: ఇప్పనం, ఎస్ఆర్ రోడ్డు,
6వ బెటాలియన్ క్యాంపు వెనుక లైన్,
మంగళగిరి టౌన్, గుంటూరు జిల్లా, ఏపీ.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 30-04-2025 వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 07-04-2025

ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

In the Court of the Hon□ble VII Addl. District Judge, Peddapuram
M.V.O.P. No. 439/2014

Between:
Desala Rajababu ***...Petitioner***
AND
Bondadi @ Gondadi Subba Rao and Others ***...Respondents***

R-4: L.Venkata Ramana, S/o. Appala Raju, D.No. 1-28, K.D.Peta, A.L.Puram, Golugonda, Golugonda Mandal, Visakhapatnam District.

R-5: Manchi Seshagiri Rao, S/o. Kotaiah, D.No. 35-369, Purushotham Patnam, Chilakaluri peta, Gunturu Dist.,

పై కేసులో R4, R5 మీరు ఇద్దరు నోటీసులు అందుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున పై ఇరువురు **ది. 17-04-2025వ తేదీన** పై కోర్టులో మీరు గాని, మీ తరపు ప్లీడరు గారు గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలియపరచవలెను. లేనియెడల పై పిటీషన్‌లో మీ పరోక్షముగా తీర్మానించబడును.

P.PRASAD BABU
Peddapuram Advocate, Kakinada
04-04-2025 Cell: 9948563059

మహారాజశ్రీ గౌరవనీయులైన సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) సత్తెనపల్లి
హెచ్.ఎమ్.ఓ.పి 70/2024

బిట్వీన్
తెల్లాకుల ఉరఫ్ కంజాల శ్రీలక్ష్మీ .... పిటీషనర్
మరియు
తెల్లాకుల శివప్రసాద్ ....రెస్పాడెంట్టు

తెల్లాకుల శివప్రసాద్ తండ్రి సుబ్బారావు వయసు 31 వాచ్ మెన్, యాగంటి అపార్ట్మెంట్, ప్లాట్ నెం 90, రత్నగిరి నగర్ ,పలకలూరి రోడ్డు, గుంటూరు పట్టణం మరియు జిల్లా.

పై నెంబర్ గల హెచ.ఎమ్.ఓ.పి 70/2024 అను నెంబర్ గల పిటీషన్ ను నాక్లయింటు మీపై విడాకుల కొరకు గౌరవనీయులైన శ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) సత్తెనపల్లి వారి కోర్టులో ఈ పీటీషన్ ను నా క్లయింటు దాఖలు చేసియున్నారు. ఈ పిటీషన్ లో మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు పంపినప్పటికీ మీరు సదరు నోటీసును తీసుకోనందున పైన తెలిపిన శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా పై విషయం గురించి మీకు తెలియజేయమని ఆర్డర్ వేసి యున్నందున మీకు ఈ విషయం గురించి ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరచటమైనది. మీయొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.23-04-2025తేదీకీ వాయిదా వేసి యున్నారు.వాయిదా రోజున ఉదయం 10-30గం.లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోనవలయును. అట్లుగాని యెడల మీ పరోక్షంగా ఈ పిటీషన్ ను శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు అని తెలియజేయటమైనది..

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ 23/04/2025

ఇట్లు
కుర్రా శ్రీనివాసరావు,
జీ.వి శివ,
అడ్వకేట్స్, సత్తెనపల్లి.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TENALI
I.A. 1670/2024 in O.S. 787/2022

Between :
Unnam Krishnaveni & 2 others...
.... Petitioners/ Plaintiffs
Vs
Pendyala Mariyadasu & 3 others...
... Respondents / Defendants

To,
R3: Kattepogu Suvarna, D/o.Late Pendyala Mariyadasu, w/o Veeraiah, aged about 40 years, R/o D.no. 1-83, Near Library, Tadikonda, Tadikonda Mandal, Guntur District.

పై నెంబరు దావాలో మీకు నోటీసులు కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పంపినయు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచునందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 16-4-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావాని మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది: 16-4-2025

Srinivas.V
Advocate for Petitioner/ Plaintiff
Tenali.

మహారాజశ్రీ గురజాల సివిల్‌జడ్జి (సిడి) వారి కోర్టులో
ఐ.పి. నెం. 8/2025

బిట్వీన్
వేదులపురపు నాగేశ్వరరావు .... పిటీషనరు
వర్సెస్
1) పఠాన్ బాబులు, వగైరాలు ... రెస్పాండెంట్లు

రెస్పాండెంట్లు :
1) పఠాన్ బాబులు, తండ్రి : బాబు, గుడిపాడు గ్రామం, క్రోసూరు మండలం.
2) కొల్లి వీరమ్మ, భర్త: గోపిరెడ్డి, తాళ్లూరు గ్రామం, పెదకూరపాడు మండలం.
3) మందలనీడి ఆంజనేయులు, తండ్రి: వెంకయ్య, ఎర్రపాలెం గ్రామం, క్రోసూరు మండలం.
4) వజ్రాల శ్రీనివాసరెడ్డి, తండ్రి : తిరుపతిరెడ్డి, తాళ్లూరు గ్రామం, పెదకూరపాడు మండలం.
5) బలుసుపాటి నరసింహారావు, తండ్రి :చంద్రయ్య, తాళ్లూరు గ్రామం, పెదకూరపాడు మండలం.
6) తడికమళ్ల వెంకటేశ్వర్లు, తండ్రి : వెంకయ్య, గుడిపాడు గ్రామం, క్రోసూరు మండలం.
7) బాడిత కోటయ్య, తండ్రి : ఏడుకొండలు, పిడుగురాళ్ళ గ్రామం మరియు మండలం.

మీపై పిటీషనరు పై నెంబరు కేసు దాఖలు చేసి పరిహారములను కోరియున్నాడు. సదరు కేసు వాయిదా ది. 9-4-2025న కలదు. సదరు వాయిదాకు మీరు పై కోర్టులో హాజరయి మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(బైఆర్డర్ ఆఫ్ కోర్ట్)

వాయిదాతేది : 9-4-2025

డి.చెన్నయ్య,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : 9440214833

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.పి. నెం. 7 / 2025

బిట్వీన్ :
అచ్చి ముత్తయ్య (తండ్రి) బక్కయ్య, డోర్ నెం. 29-221/2, వడ్డెరపాలెం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా .... వాది
మరియు
1) మీసాల జోగినాయుడు
(తండ్రి) జగ్గు నాయుడు, చిలకలూరిపేట
2) వేముల సాంబయ్య
(తండ్రి) పిచ్చయ్య, చిలకలూరిపేట
3) వేముల అంజమ్మ
(భర్త) ఆదినారాయణ, చిలకలూరిపేట
4) పల్లపు అంజమ్మ
(భర్త) అంజయ్య, మురికిపూడి గ్రామము
5) కుంచాల హనుమంతరావు
(తండ్రి) అంజయ్య, మురికిపూడి గ్రామము
6) వేముల భాగ్యమ్మ
(భర్త) వెంకటేశ్వర్లు, కనపర్రు గ్రామము
7) వల్లపు శ్రీరామయ్య
(తండ్రి) జగన్నాధం, ధూళిపాళ్ళ గ్రామము
8) ఉప్పుతెల్ల రమణమ్మ
(భర్త) రత్తయ్య, చిలకలూరిపేట
9) సారంగి నాగరాజు, చిలకలూరిపేట
10) సారంగి యల్లయ్య, చిలకలూరిపేట
..... ప్రతివాదులు

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన పిటీషనులో ప్రతివాదులైన మీరు మరియు ఇంకను ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నయెడల ఈ వార్తా పత్రిక ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు తేది. 28-04-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం గం. 10-30 ని॥ లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టువారిచే మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది. 28-04-2025

జడ పీటర్‌పాల్
పిటీషనరు తరపు అడ్వకేట్,
చిలకలూరిపేట
సెల్ నెం.9676074671

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TENALI
I.A. 1671/2024 in O.S. 787/2022

Between :
Unnam Krishnaveni & 2 others...
.... Petitioners/ Plaintiffs
Vs
Pendyala Mariyadasu & 3 others...
... Respondents / Defendants

To,
R3: Kattepogu Suvarna, D/o.Late Pendyala Mariyadasu, w/o Veeraiah, aged about 40 years, R/o D.no. 1-83, Near Library, Tadikonda, Tadikonda Mandal, Guntur District.

పై నెంబరు దావాలో మీకు నోటీసులు కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పంపినయు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచునందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 16-4-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావాని మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది: 16-4-2025

Srinivas.V
Advocate for Petitioner/ Plaintiff
Tenali.

చోరీ కేసుల్లో ఒకరికి జైలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మోటారు వాహనాలు దొంగిలించిన నేరం రుజువు కావడంతో పట్టణంలోని వరవ కట్టకు చెందిన షేక్ అష్రఫ్ కు 3 నెలల జైలు శిక్ష రూ 1000 జరిమానా విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి టి. ప్రవల్లిక సోమవారం తీర్పు వెలువరించారు. పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఈ.పి. నెం. 30/2024 ఇన్ ఓ.యస్.నెం. 749/2022

బిట్వీన్ :
Athmakuri @ Athmakuru Dhana Lakshmi
..... డిహెచ్ఆర్
ఎదిరి
Thota Lakshmi @ Lakshmi Parvathi
.... జెడిఆర్

To,
Thota Lakshmi @ Lakshmi Parvathi, W/o Sambasiva Rao, Peravali Palem Village, Vemuru Mandal.

పై నెంబరు ఈ.పి.లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను Order 21 Rule 66 CPC నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 21-4-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు ఈ.పి. మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 21-4-2025

ఎ.విజయకుమారి,
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్: 8501976789

క్రిప్టో కరెన్సీ పేరుతో మోసం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

క్రిప్టో కరెన్సీ పేరుతో తమను హైదరాబాద్ కు చెందిన వి నాగేశ్వర్ ఏజెంట్ గుంటూరుకు చెందిన పూల రవి కుమార్ లు రూ 60 లక్షల మేరకు మోసగించినట్లు నరసరావుపేట పట్టణానికి చెందిన జి వెంకటేశ్వర రెడ్డి, కృష్ణారెడ్డి సతీష్ శ్రీనివాస్ సోమవారం స్పందనలో ఎస్పీ జె.వి సంతోష్‌కు ఫిర్యాదు చేశారు. హైదరాబాదు కర్మన్ గూడ జిల్లెలగూడ ప్రాంతంలో పైతాన్ కాయిన్ క్రిప్టో కరెన్సీ ఆన్లైన్ నెట్వర్క్ పేరుతో వి నాగేశ్వర్ వ్యాపారం చేస్తున్నాడని అధిక లాభాలు వస్తాయని తమను నమ్మించి పెట్టుబడి పెట్టించాడన్నారు. తమకు రావలసిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని విచారణ జరిపి న్యాయం చేయాలన్నారు.

బిటెక్ సర్టిఫికేట్స్ పోయినవి

ఇందు మూలముగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా నాకు చెందిన బిటెక్ ఫస్ట్, సెకండ్ ఇయర్ సర్టిఫికేట్స్‌తో జిరాక్స్ తీయించేందుకు మా గ్రామం అయిన జమ్మలమడక నుండి మాచర్లకు ఆటోలో వచ్చాను. మాచర్లలో ఆటో దిగి సర్టిఫికేట్స్ ఉన్న సంచిని చూడగా అందులో సదరు సర్టిఫికేట్స్ ఉన్నవి. సదరు ఆటో స్టాండ్ నుండి జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళాను. జిరాక్స్ సెంటర్ వద్ద సర్టిఫికేట్స్ కొరకు సంచిని చూడగా అందులో నా బిటెక్ సర్టిఫికేట్స్ కనిపించలేదు. సర్టిఫికేట్స్ సంచి చినిగియున్నది. నేను ఆటో సెంటర్ నుండి జిరాక్స్ సెంటర్ వరకు సదరు మిస్ అయిన ఒరిజనల్ సర్టిఫికేట్స్ కొరకు వెతికియున్నాను. కాని అవి కనిపించలేదు. సదరు ఒరిజనల్ సర్టిఫికేట్స్ ఎవరికి దొరికిననూ నాకు గాని, మాచర్ల పట్టణ పోలీసుస్టేషన్‌లోగాని స్వాదీన పర్చగలరని మనవి.

ఇట్లు
పగడాల అంకురాజు తండ్రి బాల అంకారావు
జమ్మలమడక పోస్టు, మాచర్ల మండలం
సెల్‌నెంబరు 9121982521

చిలకలూరిపేట పురపాలక సంఘం

Roc.No. 370/Works/2022/E1 **Date :04-04-2025**

E-Procurement Notice

I. 1. Number of Works : 9 (New-3, and Recall-6)
2. Estimate Contract Value : 31,52,541/-
3. Name of Work :- Transportation of drinking water through hired tankers, repairs to push carts, Supply and delivery of Pesticides, urea, and borewell materials and repair of pot holes and BT patch works at various splaces on Chilakaluripet Municipality.
4. Bid Document Download Start Date : 05-04-2025 11.00 AM
5. Bid Document Download End Date : 08-04-2025 4.00 PM
6. Bid Submission Closing Date : 08-04-2025 4.30 PM

7. Name and address of the office : Sri. P.Srihari Babu, Commissioner
Chilakaluripet Municipality,
Phone : 08647 - 253994, 9849906585
for other detaisl Visit : https://tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner,
Chilakaluripet Municipality.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TENALI
I.A. 1667/2024 in I.A. 1210/2022
O.S. 787/2022

Between :
Unnam Krishnaveni & 2 others...
.... Petitioners/ Plaintiffs
Vs
Pendyala Mariyadasu & 3 others...
... Respondents / Defendants

To,
R3: Kattepogu Suvarna, D/o.Late Pendyala Mariyadasu, w/o Veeraiah, aged about 40 years, R/o D.no. 1-83, Near Library, Tadikonda, Tadikonda Mandal, Guntur District.

పై నెంబరు దావాలో మీకు నోటీసులు కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పంపినయు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచునందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 16-4-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావాని మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది: 16-4-2025

Srinivas.V
Advocate for Petitioner/ Plaintiff
Tenali.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TENALI
I.A. 1670/2024 in I.A. 1210/2022
O.S. 787/2022

Between :
Unnam Krishnaveni & 2 others...
.... Petitioners/ Plaintiffs
Vs
Pendyala Mariyadasu & 3 others...
... Respondents / Defendants

To,
R3: Kattepogu Suvarna, D/o.Late Pendyala Mariyadasu, w/o Veeraiah, aged about 40 years, R/o D.no. 1-83, Near Library, Tadikonda, Tadikonda Mandal, Guntur District.

పై నెంబరు దావాలో మీకు నోటీసులు కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పంపినయు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచునందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 16-4-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావాని మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది: 16-4-2025

Srinivas.V
Advocate for Petitioner/ Plaintiff
Tenali.

12 నుండి కొండవీడు కళాపరిషత్ జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు

ప్రజాశక్తి - యడ్లపాడు

కొండవీడు కళా పరిషత్ లింగారావుపాలెం ఆధ్వర్యంలో లింగారావుపాలెంలోని పోసాని సుబ్బారావు చౌదరి స్మారక కళావేదికపై 26వ జాతీయస్థాయి ఆహ్వాన నాటికల పోటీలు 12, 13, 14 తేదీల్లో ఉంటాయని నిర్వాహకులు సోమవారం తెలిపారు. తొలిరోజైన 12వ తేదీన మహాకవి కాళిదాసు కళా ప్రాంగణంలో సౌజన్య కళా స్రవంతి (ఉత్తరాంధ్ర) వారి 'దేవరాగం' నాటిక, ఉషోదయ కళానికేతన్ (కత్రపాడు) వారి 'కిడ్నాప్' నాటిక, అమరావతి ఆర్ట్స్(గుంటూరు) వారి 'చిగురు మేఘం' నాటిక ప్రదర్శనలు ఉంటాయని, 13న భరతముని కళా ప్రాంగణంలో శ్రీ సాయి ఆర్ట్స్ (కొలకలూరు) వారి 'జనరల్ బోగీలు' నాటిక, చైతన్య కళాస్రవంతి (ఉక్కునగరం-విశాఖ) వారి 'సత్యం' నాటిక, యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ (విజయవాడ) వారి '27వ మైలురాయి' నాటిక ప్రదర్శనలు, చివరిరోజైన 14న కరుణరస కవి భవభూతి కళా ప్రాంగణంలో అరవింద ఆర్ట్స్ (తాడేపల్లి) వారి 'విడాకులు కావాలి' నాటిక, యువభేరి థియేటర్స్ (హైదరాబాద్) వారి 'నాశత్రువు' నాటిక, మానవతా(యడ్లపాడు) వారి 'బావా ఎప్పుడు వచ్చితివి' హాస్య నాటిక ప్రదర్శనలు ఉంటాయని వివరించారు.

ఫ్యాక్టరీని ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్

వ్యాపారులు కప్పం కట్టాల్సిన పనిలేదు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిన్న, మధ్య, బడా పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ అనుకూల ప్రాంతమని, ప్రపంచ ప్రఖ్యాత గ్రానైట్ ప్రకాశం జిల్లా నుంచి ఎగుమతి అవుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చిలకలూరిపేట మండలం మురికిపూడిలో ఓ ప్రైవేటు గ్రానైట్ ఫ్యాక్టరీని మంత్రి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన వారికి రాయితీలిచ్చి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మాదిరిగా వ్యాపారులపై కక్షసాధింపు చర్యలు లేవని, కప్పం కట్టాల్సిన పనీ లేదని అన్నారు.

అంగన్వాడీపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సత్తెనపల్లి మండలం కంకణాలపల్లికి చెందిన అంగన్వాడి టీచర్ లైంగిక వేధింపులకు పాల్పడిన టిడిపి నేత బొడ్డు వెంకటేశ్వరావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తోపాటు లైంగిక వేధింపుల సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెపి మెటిల్డాదేవి, జి.మల్లీశ్వరి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే తాత్సారం చేశారని, వేధింపులు ఎక్కువ కావడంతో ప్రజా ప్రతినిధులకు సెల్ఫీ వీడియో విడుదల చేయడం వెనుక పరిస్థితిని అధికారులు, ప్రజాప్రతినిధులు అర్థం చేసుకోవాలని కోరారు. ఇలాంటి వేధింపుల వల్లే ఇటీవల నకరికల్లు మండలం పాపిశెట్టివారిపాలెం గ్రామంలో అంగన్వాడీ టీచర్ ఫాతిమా బేగం ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తు చేశారు. హోం మంత్రి అనిత స్పందించి మహిళపై దాడులు జరిగిన ఘటనలలో విచారణ వేగవంతం చేయాలని, వేధింపులకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు.

ఫిర్యాదుల్లో అధిక భాగం భూ వివాదాలే

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

- అవన్నీ మాజీ మంత్రి ఆధ్వర్యంలో జరిగినవే
- త్వరగా పరిష్కరిస్తేనే ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం
- ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే పుల్లారావు
- నియోజకవర్గ స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 300 అర్జీలు

తాగునీటి సమస్యపై సిపిఎం నాయకులతో కలిసి ఫిర్యాదు చేసేందుకు వచ్చిన 12వ వార్డు ప్రజలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో నియోజకవర్గ స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో మంత్రి ఆధ్వర్యంలో జరిగిన అవినీతి, అరాచకాలు, భూ కబ్జాలపై ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని, వీటిని అధికారులు బాధ్యతగా పరిష్కరించినప్పుడే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో రూ.4 కోట్లవరకు కాజేసినట్టు ఫిర్యాదులు వచ్చాయని, వీటిపై పోలీసులు దృష్టిపెట్టాలని కోరారు. ఎంపీ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 14,598 ఫిర్యాదుల రాగా ఎక్కువగా రెవెన్యూ సమస్యలే ఉన్నాయని చెప్పారు. భూ వివాదాలకు సంబంధించి వివిధ కాగితాలు కావాలని ప్రజల్ని కార్యాలయాల చుట్టూ తిప్పడం సరైన పద్ధతి కాదన్నారు. అధికారులు లోతైన దర్యాప్తు ద్వారా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సూచించారు. 2, 3 నెలల్లో ప్రజలకు పూర్తి న్యాయం చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమంలో 300ల అర్జీలు రాగా వారిల్లో 150కు పైగా భూ సంబధిత ఫిర్యాదులు, అందునా సర్వేకు సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, జేసీ సూరజ్ ధనుంజయ్, ఆర్‌డిఒ మధులత, డిఆర్‌ఒ మురళి పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా పట్టణంలోని 12వ వార్డులోని కొత్త కాలనీలో ఐదేళ్లుగా తాగునీటి సమస్య ఉందని సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. రూ.లక్షలు పెట్టి ట్యాకర్ల ద్వారా అరకొరగా సరఫరా చేస్తున్నారని, అదే డబ్బుతో పైపులు సరిచేస్తే శాశ్వత పరిష్కారం లభిసుందని చెప్పారు. జగనన్న కాలనీ పేరు ఎన్టీఆర్ కాలనీగా మార్చాలని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం కోరారు. పసుమర్రువద్ద జగనన్న కాలనీలో ఇళ్లు ఒక్కశాతం కూడా వాడుకలో లేవని, వైసిపికి చెందిన అనర్హులకు కేటాయించారని, వారిని ఖాళీ చేయించి అర్హులకు ఇవ్వాలని కోరారు. మాజీ మంత్రి విడుదల రజిని, విడుదల గోపి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో రూ.ఏడు కోట్ల అవినీతి జరిగిందని, కేసరి యాక్టివ్ ప్రెస్ యూనిట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు మల్లెల శివనాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. చీరాల రోడ్డు పసుమర్రు వద్ద అనధికార లేఔట్‌లో 16 బిల్డింగులకు అనుమతిచ్చారని, దీనిపై కలెక్టర్‌కు గతంలోనే ఫిర్యాదు చేశామని చెప్పారు.

ఎస్టీల అభ్యున్నతికి తోడ్పాటునివ్వండి

- శ్రీశైలం ఐటిడిఎ పీవోకు విన్నవించిన మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి
- రెంటచింతలలోని రెసిడెన్షియల్ పాఠశాలకు రూ.4.10 కోట్లు మంజూరు

ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్ట్ పీవోతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మాచర్ల

నియోజకవర్గం పరిధిలోని ఎస్టీల అభ్యున్నతి కోసం తోడ్పాటు అందించాలని ఐటిడిఎ శ్రీశైలం ప్రాజెక్ట్ పీవో వెంకట శివప్రసాద్‌ను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. శ్రీశైలంలోని సుండిపెంట ఐటిడిఎ ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులను ఎమ్మెల్యే సోమవారం కలిసి ఎస్టీల సమస్యలను విన్నవించారు. పక్కా గృహాలు, తాగునీరు, విద్యాలయాలు, ఆస్పత్రుల నిర్మాణాలకు ఆర్థిక చేయూతనివ్వాలని కోరారు. సంచార జీవనం చేసే కొంత మందికి రేషన్, ఆధార్ కార్డులు లేవని, ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వారికి కార్డులు జారీ చేసి, ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. గిరిజన సంక్షేమం కోసం కేంద్రం కేటాయించే నిధుల్లో తమ నియోజకవర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పీవో స్పందిస్తూ సాధ్యమైనంత వరకు సహకరిస్తానని చెప్పారు.

రెసిడెన్షియల్ పాఠశాలకు రూ.4.10 కోట్లు

దశాబ్దాలుగా రెంటచింతల మండలంలో గిరిజనులకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాల అందుబాటు లేక, వసతి గృహంలోనే తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటివల ఏపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సిఎం చంద్రబాబును ఎమ్మెల్యే కలిసి విన్నవించగా నిధులు కేటాయింపునకు గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీని సిఎం ఆదేశించారు. ఈ నేపథ్యంలో గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం నాయక్ విడుదల చేసిన జీవో 44 ప్రకారం కేటాయించిన నిధులు రూ.4 కోట్ల 10 లక్షల 90 వేలను విడుదల చేస్తామని పీవో తెలిపారు.

అటవీశాఖ అధికారుల అడ్డగింతపై దళిత రైతుల ఫిర్యాదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అటవీ భూమికి సంబంధం లేకపోయినా, అటవీ భూములకు సమీపంలోని భూములకు సంబంధించి డికె పట్టా ఉన్నా దళిత రైతులను అటవీశాఖ అధికారులు భూముల్లోకి వెళ్లనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కౌలురైతు సంఘం నాయకులు టి.తిమ్మిశెట్టి హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అచ్చంపేట మండలం తాళ్లచెరువు, చెరుకుంపాలెం గ్రామాలకు చెందిన బాధిత రైతులతో కలిసి సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. 1992లో భూమి లేని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 92 కుటుంబాలకు అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి కోనేరు రంగారావు, పెదకూరపాడు ఎమ్మెల్యేగా ఉన్న కన్నా లక్ష్మీనారాయణ సర్వే నెం 306 నుండి 330కి చెందిన 92 ఎకరాల ప్రభుత్వ భూమిని కుటుంబానికి ఎకరా చొప్పున పంపిణీ చేశారని తెలిపారు. అప్పటి నుండి ఆ భూములను సాగు చేస్తున్నారని చెప్పారు. బతుకుదెరువు కోసం వలసెళ్లి ఇటీవల తిరిగి వచ్చిన 18 కుటుంబాలు వారి భూములను బాగు చేసుకునేందుకు వెళ్లగా అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారని వివరించారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని దళిత రైతులకు న్యాయం చేయాలని కోరారు.

కనుమలచెరువు గ్రామ రేషన్ పక్కదారి

అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్తులు ఇటీవల నిలువరించిన బియ్యంలోడు వాహనం

ప్రజాశక్తి - వినుకొండ

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం యథేచ్ఛగా పక్కదారి పడుతోంది. కొందరు డీలర్లు, అధికారులు కుమ్మక్కై సివిల్ సప్లయీస్ గోదాము నుండే బియ్యాన్ని ప్రైవేటు వాహనాల ద్వారా రైస్ మిల్లులకు తరలిస్తూ అక్రమార్జన పొందుతున్నారు. ప్రతినెలా 30వ తేదీ నాటికి బియ్యం డీలర్లకు వస్తే 1-18 తేదీల్లో కార్డుదారులకు పంపిణీ చేయాలి. అయిపే బొల్లాపల్లి మండలం కనుమలచెరువు గ్రామంలో ఏప్రిల్ నెలలో ఇంకా బియ్యాన్ని అందించలేదు. కొన్ని నెలలుగా ఇక్కడ రేషన్‌షాపును ఇన్చార్జిగా గ్రామ సచివాలయ అధికారి నిర్వహిస్తున్నారు. ఈనెల రేషన్ బియ్యం ఇవ్వలేదని సచివాలయ ఉద్యోగిని లబ్ధిదారులు అడిగగా బియ్యం సరఫరా కాలేదని దాటవేస్తున్నట్లు కార్డుదారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఈనెల 4న వినుకొండ ఎంఎల్ఎస్ గోదాం నుండి కనుమల చెరువుకు చెందిన రేషన్ బియ్యంను ప్రైవేటు వాహనంలో పిచికలపాలెం రైస్ మిల్లుకు తరలిస్తుండగా కొందరు ఆ వాహనాన్ని నిలిపేసి ప్రశ్నించారు. ఆ బియ్యం కనుమలచెరువుకు చెందినవని చెప్పి బియ్యం వాహనం వినుకొండకు వచ్చి అక్కనుండి బ్రాహ్మణపల్లి రైస్ మిల్లుకు చేర్చినట్లు తెలిసింది. మరోవైపు రేషన్‌ను పంపిణీ చేయకపోవడంపై రెవెన్యూ సివిల్ సప్లయీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు విచారణ చేస్తామని చెప్పి ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. దీనిపై బొల్లాపల్లి తహశీల్దార్ సుధాకర్‌ను వివరణ కోరగా కనుమల చెరువు గ్రామం మూడవ రేషన్ షాపు కార్డు లబ్ధిదారులకు ఇంకా బియ్యం అందలేదని, 18వ తేదీ లోపు పంపిణీ చేయిస్తామని చెప్పారు.

రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయాలి

- 11న ఎఐకెఎస్ పతాకాల ఆవిష్కరణ
- రైతు సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి జొన్నా శివశంకర్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమచేయాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్నా శివశంకరరావు డిమాండ్ చేశారు. సోమవారం మంగళగిరి మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు బాబు ప్రసాద్ అధ్యక్షత కాజలో నిర్వహించారు. సమావేశంలో జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న ఏఐకెఎస్ ఆవిర్భవించిందని, ఈ సంద ర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 11న అన్ని గ్రామాలలో ఏఐకేఎస్ పతాకా విష్కరణలు చేయవలసిందిగా కోరారు. ట్రంపు సుంకాల విధింపు నేపథ్యంలో భారత దేశ వ్యవసాయ రంగం కుదేలవుతున్న సందర్భం లో అమెరికా ఉపాధ్యక్షుడు వ్యాన్స్ భారతదేశ సందర్శన సందర్భంగా వ్యాన్ గో బ్యాక్ నినాదంతో నిరసనలు తెలియజేయాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు వి భారతి మాట్లాడుతు జన్న, మొక్కజొన్న అపరాలు మద్దతు ధర కన్నా తక్కువకు ప్రైవేటు వ్యాపారులు కొంటున్నారని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వేసవి ప్రారంభమైనందున తక్షణమే పంట కాల్వలో డ్రైనేజీ పూడికలు, గుర్రపు డెక్క, తూటికాడలను తొలగించి ప్రవాహానికి ఆటంకం లేకుండా చివరి భూములకు సాగునీరు అందేలా చేయాలని కోరారు. సమావేశంలో సమావేశంలో మంగళగిరి రైతు సంఘం కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, మాధవరెడ్డి, కోటేశ్వరి, జాన్సీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి 25000, పసుపు 15000 మద్దతు ధర ఇవ్వాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం మిర్చి పసుపు రైతులను ఆదుకోవాలని, అందుకు మిర్చి క్వింటాలకు 25000, పసుపు కు 15000 మద్దతు ధర ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం తాడేపల్లి మండల కమిటీ సమావేశం మోదుగుల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన తాడేపల్లి మేక అమరా రెడ్డి భవన్‌లో జరిగింది. శివ శంకర్ రావు మాట్లాడుతూ జన్న, మొక్కజొన్న, పెసర, అపరాలు, కొనుగోలుకు వెంటనే గ్రామాల్లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల అధ్యక్షులు కాజా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం కాలవలో పేరుకు పోయిన వ్యర్థాలను ఎంటిఎంసి అధికారులు తొలగించాలని కోరారు. దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో మొక్కజన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి పట్టణం మరియు ఎంటిఎంసీలు విలీన గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో అమ్మిశెట్టి రంగారావు, కాట్రగడ్డ శివరామ కృష్ణయ్య, టి.బక్కిరెడ్డి, పి.వీరాస్వామి, గోపాల్ రెడ్డి, డి.వి.భాస్కర్ రెడ్డి, బి.కోటిరెడ్డి పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌలు రైతులు, రైతు సంఘాల నాయకులు

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలివ్వాలి

ప్రజాశక్తి - మంగళగిరి

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇవ్వాలని కోరుతూ కౌలు రైతు, రైతు సంఘాల మంగళగిరి రూరల్ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, పెసర పంటకు గిట్టుబాటు ధర 8 వేల రూపాయలుగా నిర్ణయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మండలంలో అనేక గ్రామాల లో వివిధ రకాల పంటలు పూతలకు వస్తున్నాయని వాటికి గిట్టుబాటు ధరలు లేక తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారని విన్నవించారు. ప్రభుత్వం వెంటనే ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విన్నవించారు. పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్ ను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని విన్నవించారు. గుంటూరు ఛానల్, కొండవీటి వాగుల్లో ఇతర పంట కాలవల్లో పూడిక తీయించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు గాదె మాధవరెడ్డి, భీమిరెడ్డి కోటేశ్వరి, బి శివారెడ్డి, పి అప్పారావు, భీమిరెడ్డి పేరిరెడ్డి, ఎస్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పనితీరు సరిగా లేకపోతే వర్సిటీ మనుగడ ప్రశ్నార్థకం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఉద్యోగులు నిర్వర్తించే బాధ్యతల్లో పనితీరు సరిగా లేకుంటే వర్సిటీ మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంటుందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర కుమార్ అన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయంలోని వికాస ఉద్యోగ సంఘం ఉద్యోగులకు నిర్వహించిన వార్షిక స్పోర్ట్స్ మీట్లో గెలుపొందిన విజేతలకు సోమవారం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు చాలా వస్తున్నాయన్నారు. ఇప్పటికే విజ్ఞాన్, కేఎల్యు, విట్, ఎస్ఆర్ఎం, అమఅత వంటి యూనివర్సిటీలు వచ్చాయని త్వరలో వివిఐటి కూడా యూనివర్సిటీగా మారే అవకాశాలు ఉన్నాయ న్నారు. ఒక్క నాగార్జున యూనివర్సిటీ చుట్టుపక్కల ఇన్ని విశ్వవిద్యాలయాలు రానుండగా వర్సిటీల పనితీరు మెరుగుపడాల్సిన అవసరత ఉందన్నారు. వర్సిటీకి అందించే ప్రభుత్వ బ్లాక్ గ్రాంట్లు పెంచే విధంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ సహకారం తీసుకొని వర్సిటీ అభివృద్ధికి బాటలు వేస్తామని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం అంటే ఎంతో మంది జీవితాలకు నిలయంగా ఉంటుందని పేర్కొన్నారు. వికాస ఉద్యోగ సంఘం తొలిసారి ఏకగ్రీవంగా ఎన్నికలు చేసుకోవడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఇన్‌చార్జి వీసీ ఆచార్య గంగాధర రావు మాట్లాడుతూ వర్సిటీకి ప్రభుత్వం నుంచి 80 కోట్ల రూపాయలు బ్లాక్ గ్రాండ్ వచ్చిందన్నారు. వాటిని ఉద్యోగుల వేతనాలకు, పెన్షనర్లకు పెన్షన్ అందించేందుకు వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్సిటీ సొంతంగా నిధులను సమకూర్చుకునే అవకాశాలను మెరుగుపరుచు కోవాలని అన్నారు. పెన్షనర్లకు అధిక శాతం నిధులు వెళుతున్నాయని అన్నారు ఎక్కువ భారం పెన్షనర్లకు పెన్షన్ వల్లే ఉందని పేర్కొన్నారు రానున్న రోజుల్లో పెన్షన్ ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయని సూచించారు ఇన్‌చార్జి రెక్టర్ ఆచార్య, రత్న షీలామణి మాట్లాడుతూ వికాస క్రీడలు ఐక్యతకు మారుపేరుగా క్రమశిక్షణకు దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వికాస కార్యదర్శి జె. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. వికాస అధ్యక్షుడు ఎన్. ప్రసాద్ ,దినసరి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, ఉపాధ్యక్షుడు బి రత్తయ్య, వికాస కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

'మన మంగళగిరి' పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి : రచయిత మాదిరాజు గోవర్ధనరావు మన మంగళగిరి 2.0 గ్రంధాన్ని కొమ్మారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో రచించారు. ఈ పుస్తకాన్ని సోమవారం ఐటీ విద్యాశాఖల మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ మంగళగిరి పట్టణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోమరెడ్డి నాని, రచయిత మాదిరాజు గోవర్ధన రావు, కొమ్మారెడ్డి రంగబాబు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య తదితరులు పాల్గన్నారు.

125వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి : ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావాల్సిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు సోమవారం నాటికి 125 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎం శారద, ఈ లక్ష్మి, డి రమణ, ఎం మరియమ్మ, కే అంకమ్మ కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, నాయకులు కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించి ప్రభుత్వం వారిని కూడా బంగారు కుటుంబాలను చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం గురవయ్య, ఆశీర్వాదం, బి జోజప్ప, వై సుబ్బారావు, ఎస్.కె కాశీం, కె హగ్గయ్య, వై యహెూశోవ, టి నాగేశ్వరరావు, ఎన్ సుబ్బారావు, ఎం శివకుమారి, యు రమణ, ఎస్.కె ఇమాంబి, టి దుర్గ భవాని, డి నాగమల్లేశ్వరి, ఈ సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - మంగళగిరి

కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని సిఐటియు జిల్లా నాయకులు వి.వి జవహర్లాల్, ఎస్.ఎస్.చెంగయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ హెచ్చరిం చారు. క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే వ్యర్థాలను సమీకరించి డంపింగ్ యార్డులకు నిత్యం ఆటో డ్రైవర్ల సమస్యలను పట్టించుకోవడంలేదని విన్నవించారు. స్వచ్ఛ మంగళగిరి అనే ప్రాజెక్టులో వారు కూడా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రెండు నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడం లేదని విమర్శించారు. 16 నెలలుగా ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు అమలు చేయడం లేదని, జీవితంలో మాత్రం కట్ చేస్తున్న సౌకర్యాలు అందడం లేదని అన్నారు .సకాలంలో జీతాలు వేయకపోవడం లేదని, ఐడి కార్డులు ఇవ్వడం లేదని, ఆప్కాస్ లో చేర్చాలని, ప్రస్తుతం ఇస్తున్న వేతనం 12,500 నుండి 24,500 రూపాయలు వరకు పెంచాలని వారు కోరారు.ఆటోలు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు టి శ్రీరాములు, క్లాత్ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి శివ, ఎం రవి, యూనియన్ నాయకులు ఎం.యోహాన్, బి.జె.శ్రీకాంత్, ఆర్.కృష్ణ పాల్గొన్నారు.

క్లాప్ ఆటో డ్రైవర్ల సమ్మె శిబిరంలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు, సిఐటియు నాయకులు

రజక మహిళపై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డు, సాయికష్ణ అపార్ట్‌మెంట్ వాచ్మెన్ గార్లపాటి సీతపై దాడి చేసి, హత్యయత్నానికి ప్రయత్నించిన వాసు, అతని కుమారుడిపై కేసు నమోదుచేసి, కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం సంఘం నాయకులు అగ్రవర్ణాల వారి చేతుల్లో దాడికి గురైన సీతను, వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ, పోలీస్ యంత్రాంగం స్పందించి, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి హత్యా యత్నాని పాల్పిడినపై కఠినమైన సెక్షన్ల ద్వారా కేసు నమోదు చేయాలని కోరారు. వాచ్‌మెన్ సీత నుండి ఎలాంటి తప్పు లేకుండా చిన్న సమస్యను అగ్రవర్ణ పెత్తందారి అహంభావంతో వ్యవహరిస్తూ విచక్షణారహితంగా క్రరతో దాడిచేసి గాయపరచడమే కాకుండా, మహిళ అని చూడకుండా ఆమె తల వెంట్రుకలను పట్టుకొని రోడ్డుపై విచక్షణారహితంగా దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. వాసు అతని కుమారుడిపై హత్యాయత్నం సెక్షన్లలో కేసులు నమోదు చేయాలని కోరారు. పోలీసు యంత్రాంగం కేసు నమోదు సమయంలో సెక్షన్లను సక్రమంగా నమోదు చేయాలని, లేనిఎడల ఆందోళన చేపడతా మని అన్నారు.సీత కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో సంఘం రాష్ట్ర కోశాధికారి వల్లభాపురం వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష -కార్యదర్శులు బొజ్జ సుబ్బారావు, మండూరు వెంకటనరసయ్య, జిల్లా కోశాధికారి వెంపాటి చిన్నకొండయ్య (సీతయ్య) పెద్దిరాజు, సత్తెనపల్లి శ్రీనివాస్, అద్దంకి సాంబశివరావు, కందారపు శ్రీనివాసరావు తదితరులున్నారు.

వికలాంగుల ఆస్తుల నిర్వహణకు సంరక్షకుల నియామకం

ప్రజాశక్తి-గుంటూరు

కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన కార్యక్ర మంలో దివ్యాంగుల ఆస్తిపాస్తుల నిర్వహణ, ఫ్యామిలీ పెన్షన్ మొదలైనవి పర్యవేక్షించే ందుకు వీలుగా మందపాటి ఉదయసాగర్, కొత్తపల్లి రవిబాబును సంరక్షకులుగా నియ మిస్తూ జారీ చేసిన లిమిటెడ్ గార్డియన్షిప్ సర్టిఫికేట్లను ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ అందించారు. 2016 విభిన్న ప్రతిభావంతుల చట్టం ప్రకారం విభిన్న ప్రతిభావంతుల సాధికారితకు సూత్రాలను 2023లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించింది. ఈచట్ట పరిధిలో సంరక్షకులను నియమిం చడం జరుగుతుందని తెలిపారు. ఇన్‌చార్జ్ ఈవిధమైన లిమిటెడ్ / లీగల్ గార్డియన్షిప్ సర్టిఫికేట్ కోసం సంరక్షకుల విషయంపై విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ గుంటూరు వారిని సంప్రదించాలని తెలిపారు.

రజక వృత్తిదారుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి

రజక వృత్తిదారుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కరయ్య కోరారు. ఈనెల 20, 21వ తేదీలలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం తాడేపల్లిలోని చిట్యాల ఐలమ్మ కళ్యాణ మండపంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది రజక వఅత్తిదారులు ఉన్నారని పేర్కొన్నారు. నేటికీ గ్రామంలో రజకులపై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 200 లోపు యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాసభలు సందర్భంగా ఈనెల 20వ తేదీ కొండపల్లి పోస్ట్ ఆఫీస్ నుండి ప్రదర్శన ఉంటుందని చెప్పారు. అనంతరం వి టి పి ఎస్ బి కాలనీ గ్రౌండ్లో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ సభలో అనేక మంది ప్రముఖులు పాల్గని ప్రసంగిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి వల్లభాపురం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బజ్జ సుబ్బారావు, నాయకులు పి.శ్రీనివాసరావు, కె.యానాది రావు, నరసింహారావు, ఎం.బాబురావు, ఎం.శివయ్య పాల్గొన్నారు.

ఏడుకొండలను సన్మానిస్తున్న మక్కెన మల్లికార్జునరావు

గుండేపల్లి ఇంచార్జ్ సర్పంచిగా అబ్బూరి ఏడుకొండలు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని గుండేపల్లి గ్రామ పంచాయతీ ఇంచార్జ్ సర్పంచిగా అబ్బూరి ఏడుకొండలు సోమవారం బాధ్యతలు చేపట్టారు.సర్పంచ్ ఎన్నికల సమయంలో ఏడుకొండలు చివరి ఏడాది గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించేలా ఒప్పందం చేసుకున్న క్రమంలో ఇప్పటి వరకు సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన కాసరగడ్డ మల్లికార్జునరావు సర్పంచ్ బాధ్యతలు నుండి తప్పుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. అనంతరం కాసరగడ్డ మల్లికార్జునరావు, ఏడుకొండలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె ప్రభాకర రావు, పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, సీనియర్ న్యాయవాదులు నర్రా రామకోటేశ్వరరావు, పొట్లూరి సైదారావు, మాజీ ఎంపీపీ బొల్లా వెంకట కోటయ్య, మండల పార్టీ అధ్యక్షులు టి.బాలయ్య,అయినాల కోటేశ్వరరావు,నర్రా కిషోర్, పంచాయతీ

బాధితులతో మాట్లాడుతున్న తహశీల్దార్ కిరణ్‌కుమార్

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు ఆర్జీలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు ఆర్జీలు అందినట్లు తహశీల్దార్ కిరణ్‌కుమార్ తెలిపారు. షేక్ ఖాలీల్‌కు చెందిన ఎకరం భూమిని అతని సోదరుడు తన పాస్‌బుక్‌లో ఎక్కించుకున్నట్లుగా తెలియజేసి తనకు న్యాయం చేయమని కోరారు. గత 60సంవత్సరాలుగా తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని విజయపురిసౌత్‌కు చెందిన జంగిలి సుబ్బులక్ష్మీ వినతిపత్రాలు అందజేశారు. విచారించి న్యాయం చేస్తానని తహశీల్దార్ కిరణ్‌కుమార్ అన్నారు.

మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న పలువురు

ఆయుర్వేద వైద్యులు చిలకల ఆంజనేయులు మృతి

ప్రజాశక్తి - వినుకొండ

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు చిలకల ఆంజనేయులు (83) మృతి చెందారు. వినుకొండ పట్టణ, పరిసర ప్రాంతాలలో ప్రజలకు ఆయన అనేక సంవత్సరాలుగా ఆయుర్వేద వైద్యం చేస్తూ అందరికీ సుపరిచితులు. ఆయన మృతి పట్ల పట్టణంలోని పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, అభిమానులు నివాళులు అర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఫోను ద్వారా తమ సంతాపాన్ని తెలియజేశారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సంవత్సరం కిందట రెండో కుమారుడు మృతి చెందారు. కుటుంబ సభ్యులందరికీ ఎమ్మెల్యే సానుభూతిని, తమ సంతాపాన్ని తెలియపరిచారు. ఆయన భౌతిక కాయాన్ని వినుకొండ సీనియర్ న్యాయవాది పీజే లూకా కాకాని నాగేశ్వరరావు దర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆకుకూరలు, కూరగాయలతో ఆరోగ్యం : డిపిఎం

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

షుగర్, బీపీ,క్యాన్సర్, థైరాయిడ్ వ్యాధులు మన దరి చేర కుండా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం మంచిదని డిపిఎం అమల కుమారి అన్నారు. స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కర వేదికలో ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలుకరంగాను, తినటానికి రుచికరంగాను ఉంటాయన్నారు. కొద్దిపాటి స్థలంలోనే పెరటి తోటలు పెంచుకొని ఆరోగ్యకరమైన ఆకుకూరలు, కూరగాయలు తినాలన్నారు. చిలకలూరిపేట శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు, పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ బాబు, యంపి.లావు శ్రీకష్ణదేవరాయలు, జిల్లా అధికారులు రైతులు, అర్జీదారులు పాల్గొని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించారు. ప్రతి సోమవారం మండల కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాలను బత్తుల పద్మావతి ఆకస్మిక తనిఖీ

వసతి గృహా పరిసరాల అపరిశుభ్రతపై ఆగ్రహం

విద్యార్థులతో మాట్లాడుతున్న పద్మావతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావు పట్టణంలోని ఎస్‌సి బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో 108 విద్యార్థులకు రెండే మరుగుదొడ్లు పని చేయటం, అది కూడా దుర్గంధంతో కూడి ఉండటంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వంటపాత్రలు, వంట గది, అపరిశుభ్రంగా ఉండ టాన్ని గమనించారు. వ్యక్తం చేశారు. సాయంత్రం పిల్లలకు ఇచ్చే అల్పాహారం సరిపడా కాకుండా ఇవ్వడం లేదని గమనించి మండిపడ్డారు. రెవెన్యూ అధికారులను, సోషల్ వెల్ఫేర్ డిడిలను పిలిపించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవా లని ఆదేశాలు జారీ చేశారు. వసతి గృహంలో ఫిర్యాదుల పెట్టె, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ గోడలపై రాయించాలని సూచించారు. ఆమె వెంట తహశీల్దార్ కె.వేణుగోపాల రావు, డిసిపిఓ సిడిపిఓ అంగన్వాడి సూపర్వైజర్ ఉన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణ సమీపంలో చిలకలూరిపేట రోడ్డులోని ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్‌ను కూడా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి సందర్శించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ బి.రవిని ఆమె ఆదేశించారు. విద్యార్థుల సామర్థ్యానికి సంబంధించిన అంశాలపై ప్రశ్నలు సంధించి జవాబులు రాబట్టారు. తరగతుల బోధన, విశాలమైన తరగతి గదులు, క్రీడా ప్రాంగణం, ల్యాబ్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ లు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.

జవాబు దారితనంతో బాలల హక్కులను పరిరక్షించాలి...

నరసరావుపేట మండలం లింగంగుంట్ల ఎంపిపి స్కూల్‌ను సందర్శించారు. రైల్వే ట్రాక్‌కు 20 అడుగుల దూరంలో మరుగుదొడ్లు ఉండడం ప్రమాదకరమని త్వరితగతిన వాటిని మార్చాలని ఆదేశించారు. లింగంగుంట్ల అంగన్వాడి సెంటర్లను సందర్శించి రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం పంపిణీ గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. బాల్యవివాహాలు నిర్మూలించాలని, బడి బయట పిల్లలను గుర్తించాలన్నారు.సిడిపిఓ ఉమామహేశ్వరి, డిసిపిఓ, డి శౌరి, డిసిపిఓ, రేవతి, సూపర్వైజర్ పార్వతి ప్రధానోపాధ్యాయుడు మూర్తి పాల్గొన్నారు.

డిఎస్సీ కోచింగ్ సెంటర్ కరపత్రాలు విడుదల

ప్రజాశక్తి - వినుకొండ

డీఎస్సీ కోచింగ్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇప్పుడు మన వినుకొండ లోనే కోచింగ్ ఇవ్వనున్నారు. వినుకొండ పట్టణంలోని లాయర్ స్ట్రీట్ లోని ఆరెంజ్ స్టోర్‌పైన ఉన్న విశ్వ సాయి జూనియర్ కళాశాలలో, ఈనెల 10వ తేదీ నుండి డీఎస్సీ కోచింగ్‌ను ప్రారంభిస్తున్నామని, కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాసశర్మ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే ప్రత్యేకంగా కోచింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎస్‌జిటి తెలుగు, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ మెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్, సోషల్ స్టడీస్‌పై కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. కోచింగ్‌కు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో డీ.సీ. చైర్మన్ గంగినేని రాఘవ, కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం పాల్గొన్నారు. క్లాసులు ఈనెల 10 నుంచి 24వ తేదీ వరకు, సాయంత్రం 5 నుంచి 9 గంటల వరకు తిరిగి 25వ తేదీ నుంచి పరీక్ష తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు రోజు క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. మెటీరియల్ సిద్ధం చేసినట్లు తెలిపారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న అతిథులు

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ప్రతి ఒక్కరూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నియమ నిబంధనలు, ఆరోగ్య సూత్రాలను, పరిశుభ్రతను పాటిస్తూ, తమ జీవనశైలిని సక్రమార్గంలో ఉంచుకొని జీవన విధానం కొనసాగించాలని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉదయభాను అన్నారు. మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యపరంగా ఎలాంటి చిన్న ఇబ్బంది వచ్చిన ఆసుపత్రికి రావాలనీ, తాము 24 గంటలు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. మాచర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై. రమేష్‌బాబు, సీనియర్ న్యాయవాది వై.కృష్ణమూర్తి, మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ సిద్ధాంతాన్ని పాటిస్తూ ప్రతి ఒక్కరు తమ ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. పౌష్టికాహారం తీసుకుంటూ, వ్యాయామం చేస్తూ, పరిశుభ్రమైన నీటిని తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల న్యాయ సేవకమిటీ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఉదయభాను



బాధ్యతలు చేపట్టిన శివరామకృష్ణ

మంచి నీటి చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని దొడ్లేరు గ్రామంలో రావిపాటి శివమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు మంచి నీటి చలివేం ద్రాలు ప్రారంభించారు. చలివేంద్రాలను చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సీనియర్ మేనేజర్ కే. కోటేశ్వరరావు ప్రారం భించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం వచ్చే ఇతర గ్రామస్తులకు, ముఖ్యంగా పేదవారికి ఈ చలివేం ద్రాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ట్రస్ట్ చైర్మన్ సాయికష్ణ రావిపాటికు బ్యాంక్ తరుపున శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుండి 7వ పోషణ పక్షోత్సవాలు

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి 22వ తేదీ వరకు ఏడవ పోషణ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ బి.అరుణ సోమవారం తెలిపారు. కార్యక్రమంలో మొదటి 1000 రోజుల సంరక్షణ, పోషణ ట్రాకర్ యాప్ లో స్వయంగా ఆరోగ్య పరిస్థితి తనిఖీ చేయుట, లోపపోషణ పిల్లలను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం, ఊబకాయం తగ్గించేందుకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు లాంటి అంశాలపై ప్రతి అంగన్వాడి కేంద్రం, గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టి ప్రజలకి అవగాహన కల్పిస్తారని తెలిపారు.

యడ్లపాడు నూతన ఎస్ఐగా శివరామకృష్ణ

ప్రజాశక్తి - యడ్లపాడు

బాధ్యతలు చేపట్టిన శివరామకృష్ణ

యడ్లపాడు మండలం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా టి శివరామకృష్ణ సోమవారం బాధ్యతలను చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్ఐ వి.బాలకష్ణ బదిలీపై ఈనెల 4వ తేదీన జిల్లా కేంద్రం నరసరావుపేట ఎస్‌బికు వెళ్లారు. ప్రస్తుతం చిలకలూరిపేట పట్టణంలోని అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న టి.శివరామకృష్ణ సోమవారం ఉదయం 7.29 గంటలకు యడ్లపాడు ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది పుష్పగుచ్చాలను ఇచ్చి స్వాగతించారు.

పెదకూరపాడులో మెగా హెల్త్ క్యాంపులు

ప్రజాశక్తి పెదకూరపాడు

నియోజకవర్గ ప్రజల ఆరోగ్య దృష్ట్యా పెదకూరపాడు నియోజకవర్గంలో మెగాహెల్త్ క్యాంపులు నిర్వహించనున్నట్లు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. కాటూరి హాస్పిటల్ సౌజన్యంతో ప్రతి మండల కేంద్రంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. అత్యాధునిక సౌకర్యం కలిగిన బస్సులో పూర్తి ఎక్విప్మెంట్‌తో మెడికల్ టెస్టులు నిర్వహిస్తారని తెలిపారు. 9వ తేదీన క్రోసూరు క్రోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 11వ తేదీన అచ్చంపేట పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌లో, 14వ తేదీన బెల్లంకొండ జిల్లా పరిషత్ హైస్కూల్లో, 16వ తేదీన పెదకూరపాడు లోని పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌లో, 18వ తేదీన అమరావతిలోని ఎస్సార్ కేహెచ్ హైస్కూల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తారని తెలిపారు. జనరల్ మెడిసిన్ సాధారణ వ్యాధి వైద్య నిపుణులు, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, ఈఎన్‌టి, ఆప్తమాలజీ, డెర్మటాలజీ, పలమనాలజీ, జనరల్ సర్జన్ వైద్య సేవలు అందుతాయి అన్నారు. క్యాంపుకు వచ్చే వారు ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని కోరారు.

ముందస్తు పన్ను చెల్లింపునపై 5శాతం రాయితీ

మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట పురపాలక సంఘం పరిధిలోనీ ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించి 5శాతం రాయితీ పొందాలని పట్టణ ప్రజలకు కమిషనర్ పి.శ్రీ హరిబాబు సోమవారం ఒక కోరారు. 2025-26వ అర్ధ, రెండవ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భవనాలు ఖాళీ స్థలం పన్నులను ఈనెల 30 లోగా చెల్లిస్తే 5శాతం పన్ను రాయితీ వర్తిస్తుందని, మే నుండి ఎటువంటి రాయితీ వర్తించదని పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం నుండి నూతన ఆర్థిక సంవత్సర పన్ను డిమాండ్ జనరేట్ అయిందని, పన్నులు చెల్లిస్తేనే పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన సాధ్యమైవుతుందని కమిషనర్ ఉద్ఘాటించారు.

జూన్ నుంచి అండర్ గ్రౌండ్ డ్రెయినేజి పనులు

ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి నారా లోకేష్

- 3వ రోజు పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

భారతదేశంలోనే మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా, జూన్ నుంచి అండర్ గ్రౌండ్ డ్రెయినేజి పనులు మొదలు పెడతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో సోమవారం తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం ప్రజలకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరి సహకారం కావాలన్నారు. నివసిస్తున్న ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలన్నది దశాబ్దాలుగా మీ అందరి కల. గతంలో ఒక్కొక్కరికి జిరాక్స్ పేపర్లకే 10వేలకు పైగా ఖర్చయ్యాయి, చెప్పులరిగాయి. ఇవన్నీ చూసి మీకు పట్టాలిప్పిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాను. ఇక్కడ మూడు రకాల భూములున్నాయి. తొలివిడతలో 3వేలమంది పట్టాలిస్తున్నాం. 2వ విడతలో ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివసించేవారికి పట్టాలిస్తాం. అటవీ, ఇరిగేషన్ భూములు టైం పడుతుంది, 3వవిడతలో అందజేస్తాం. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే గౌరవంగా మీకు ఇంటిపట్టాలు అందజేస్తున్నా. ఇచ్చిన మాట ప్రకారం 3వేలమందికి బట్టలుపెట్టి మరీ పట్టాలను అయిదురోజులపాటు నిలబడి ఇస్తున్నా, అది మీపై నాకున్న చిత్తశుద్ధి అని లోకేష్ పేర్కొన్నారు. ఇంటిపట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజి, నీరు, భూగర్భ గ్యాస్, కరెంటు కార్యక్రమాలు కూడా చేపట్టాం, టెండర్లు నడుస్తున్నాయి. జూన్ నుంచి పనులు ప్రారంభమవుతాయనీ లోకేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్కులు, చెరువులు అభివఅద్ధి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. 8వతేదీన మొదటి పార్కు మంగళగిరిలో ప్రారంభిస్తు న్నామని, మంగళగిరి నియోజకవర్గంలో 45 పార్కులు, 35 కమ్యూనిటీ హాళ్లు నిర్మించబోతున్నామని చెప్పారు. మహా ప్రస్థానం పేరుతో శ్మశానాలు కూడా అభివఅద్ధి చేస్తున్నామని చెప్పారు.

మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

మంగళగిరిలో ప్రత్యేకహామీలు ఇచ్చాను, ఒక్కొక హామీ నెరవేరుస్తూ వెళ్తున్నా. మంగళగిరి పుణ్యమా అని రాష్ట్రమంతటా అభివఅద్ధి చెందుతోందన్నారు. మంగళగిరి కోసం నేను రూపొందించిన శాశ్వత పట్టాల పంపిణీ కార్యక్రమం రాష్ట్రమంతటా అమలుచేసే పరిస్థితి వచ్చిందనీ తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులతో వత్తిడి పెరిగిందని రెవెన్యూ మంత్రి చెప్పారు. స్వచ్ఛ మంగళగిరి పేరుతో కార్యక్రమం చేపట్టి ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు ప్రతిగడపకు వచ్చి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఎ స్వచ్ఛతలో మంగళగిరి నెం.1 కావాలి. మీకోసం అహర్నిశలు కష్టపడతా, ఆదర్శంగా తీర్చిదిద్దుతా. నా గౌరవం నిలబెట్టారు, పరువు కాపాడారు. అందుకే మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా, మంగళగిరి నియోజకవర్గ అభివఅద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

మే 20న జాతీయ సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎనిమిది గంటల పని విధానం అమల కోసం, నాలుగు లేబర్ కోట్లు రద్దు కోసం మే నెల 20వ తేదీన జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు పిలుపునిచ్చారు. సోమవారం తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్ సిఐటియు కార్యాలయంలో తాడేపల్లి పట్టణ విస్తృత సమావేశం కోట బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం తూట్లు పొడిచిందని విమర్శించారు. 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చి, కార్మికుల రక్త మాంసాలు పిలిచి, కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టే ప్రయత్నాలు మోడీ ప్రభుత్వం చేస్తుందని దుయ్యబట్టారు. కార్మిక దినోత్సవం మే డేను వాడవాడలా జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో బూరగా వెంకటేశ్వర్లు, కే వెంగమ్మ, కొండయ్య, కే లక్ష్మి, బి ప్రభాకర్, ఏ భర్తులం, సూర్య ప్రకాష్, నవనీతం, ఎస్ కే జానీ, యెహోషువ, అంకయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడదను తగ్గించేందుకు చర్యలు చేపట్టాం : కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో గల వీధి కుక్కల బెడదను తగ్గించుటకు కార్పొరేషన్ కఅషి చేస్తుందని కమిషనర్ ఎస్ ఆలిం భాష సోమవారం తెలిపారు. ఇప్పటికే కాజా నందు 40 లక్షల వ్యయంతో 108 కేన్నెల్స్ సామర్థ్యంతో రోజుకు షుమారు 30 ఆపరేషన్లు నిర్వహించు సదుపాయాలతో, స్నేహ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ నీ ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఈ సొసైటీలో 2 వెటర్నరీ సర్జన్లు, 10 మంది సహాయక సిబ్బందితో, యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌లో 2024 సంవత్సరం నవంబర్ 23వ తేదీన ప్రారంభించి ఇప్పటివరకు సుమారు 2676 కుక్కలకు ఏ బి సి ఆపరేషన్లు, యాంటి రేబిస్ వాక్సిన్ నిర్వహించుట జరిగిందని తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ : 7093912653, 08645295192 నంబర్లకు ఫోన్ ద్వారా లేదా వాట్సాప్ ద్వారా సమాచారం తెలపాలని కోరారు.

వృద్ధాశ్రమంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు

తిరుమల శెట్టి పవన్ శివరాం ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఉచిత మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పవన్ శివరాం ప్రసాద్ కుటుంబ సభ్యులు నిర్వహించారు. విజయవాడ నగరానికి చెందిన తిరుమల శెట్టి పవన్ శివరాం ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా విద్యానగర్ వృద్ధాశ్రమంలో, ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న పేదవారికి మజ్జిగ ప్యాకెట్లు బిస్కెట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన పవన్ శివరాం ప్రసాద్ కుటుంబ సభ్యులు తిరుమల శెట్టి నాగలక్ష్మికి మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోండి

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాధిక

ప్రజాశక్తి - తెనాలి

నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి కార్పొరేషన్లు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక అన్నారు. స్థానిక రామకఅష్ణ కవి కళాక్షేత్రంలో సోమవారం వివిధ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న బిసి, కాపు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న ఆధ్వర్యంలో కార్పొరేషన్ల ప్రతినిధులు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గన్నారు. లబ్ధిదారుల అర్హత పత్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఆర్థికంగా ఉపాధి పొందేందుకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, ఎంపికైన వారికి బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు అవుతాయన్నారు. కమిషనర్ బి.శేషన్న మాట్లాడుతూ ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని, ప్రభుత్వం అన్ని వర్గాల వారి సంక్షేమం కోరి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, 27వ వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణ, మునిసిపల్ డిప్యూటీ ఇంజనీర్ ఆర్ సుబ్బారావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, మెప్మా సీఎంఎంఓలు, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలి

ప్రదర్శన నిర్వహిస్తున్న ముస్లింలు

ప్రజాశక్తి - చేబ్రోలు

భారతదేశంలోని ముస్లిమ్ మైనారిటీలను అణగతొక్కేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉభయ సభల్లో వక్ఫ్ బిల్ ఆమోదించిందని పొన్నూరు అంజుమన్ కమిటీ అధ్యక్షులు మగ్బుల్ బేగ్ విమర్శిం చారు. భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి నల్ల చట్టాలను తీసుకువచ్చిందని అన్నారు. పొన్నూరు పట్టణంలో సోమవారం పొన్నూరు అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల పార్లమెంటులో ఆమోదించి, చట్టం చేయబడిన వక్ఫ్ బిల్లుకు నిరసనగా ముస్లిం మైనారిటీలు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నూరు అంజుమన్ కమిటీ అధ్యక్షులు మగ్బుల్ బేగ్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. వెంటనే రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేయబడతామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ సభ్యులు, ముస్లిం యూత్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం చేబ్రోలు ప్రధాన రహదారిపై రాలీ నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ అబ్రహం లింకన్ , డాక్టర్ శైలజా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన ప్రారంభం ఆశాజనకమైన భవిష్యత్తు నిస్తుందని అన్నారు. సమతుల ఆహారం తో పాటు, మాతా శిశు సంరక్షణ కు తీసుకువలసిన జాగ్రత్తలు పాటించాలన్నారు. క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీ లు పరీక్షలు చేయించుకొని , వైద్యుల సలహాలు పాటించాలని సూచించారు. ర్యాలీలో వైద్యాధికారులు మరియు ఆరోగ్య సిబంది విద్యార్థులు పాల్గన్నారు.

ముగిసిన షటిల్ పోటీలు.. విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ గ్రామం కొలకలూరు రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పివి రాంబాబు నెక్ బిడిసి షటిల్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కె శ్రీకాంత్, ఎస్ వినయ్ కుమార్, కె జార్జ్ థామస్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా నెక్ బిడిసి షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, దానికి తోడు ఇటీవల మఅతి చెందిన కొత్త ఐజక్ శ్యామ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ (కిస్బా) ఉపాధ్యక్షులు పివి రాంబాబు స్మారకంగా జూనియర్స్, సీనియర్స్ విభాగంలో తెనాలి పరిసర ప్రాంత క్రీడాకారులకు టోర్నమెంట్ నిర్వహించినట్లు చెప్పారు. జూనియర్స్ విభాగంలో విన్నర్స్‌గా సంజు అండ్ అనిల్, ర్నర్స్‌గా అనురూప్ నోయల్ అండ్ రాజేష్ గెలుపొందారు. అలాగే సీనియర్స్ విభాగంలో విన్నర్స గా అలోక్ అండ్ గోపి, రన్నర్స్‌గా సైదులు అండ్ విజ్ఞాన్ గెలుపొందారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నరిశెట్టి మహేష్, బి.వి.ఆర్, పీటర్ పాల్, గల్లా సతీష్, పి ధీరజ్, వేణు పాల్గొన్నారు.

సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో జరగబోతున్న ఏఎన్‌యూ మహోత్సవం 2025 పోస్టర్‌ను విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ కె.గంగాధర్ ఆవిష్కరించటం జరిగింది. ఈ నెల 10 మరియు 11 తేదీలలో మహోత్సవాలు జరుగుతాయని కన్వీనర్ డాక్టర్. సిహెచ్. రవికుమార్ తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో 10వ తేదీన టెక్నికల్ ఈవెంట్స్, 11వ తేదీన కల్చరల్ ఈవెంట్స్, 9వ తేదీ సాయంత్రం యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఫ్లాష్ మాబ్ ఎరాడికేషన్ ఆఫ్ డ్రగ్స్ అనే అంశంపై నిర్వహిస్తున్నామని అసిస్టెంట్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం గోపికఅష్ణ మరియు డాక్టర్ డి చంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం ,ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్, కార్యక్రమ కో -కన్వీనర్స్ డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ కె.చైతన్య , డాక్టర్ అఖిల జాన్, డాక్టర్ బి.పూర్ణచంద్రశేఖర్ డాక్టర్ ఎం. ఉమామహేశ్వరి, డాక్టర్ వై.సునీత, కె.సందీప్ కుమార్, డాక్టర్ సిహెచ్ తిరుమలరావు, డాక్టర్ జి.ప్రతిభ, డాక్టర్ సిహెచ్ పుణ్య శేకర్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి తౌ సీఫ్ అహ్మద్ , మహెూత్సవ కార్యక్రమ మీడియా సభ్యులు కోడూరు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

వానలతో రాజధాని పనులకు ఆటంకం

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో అకాల వర్షం కురిసింది. గాలుల ఉధృతి కారణంగా అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు. వర్షం కురుస్తుండడంతో రాజధానిలో జరుగుతున్న పనులకు ఆటంకం ఏర్పడింది. తుళ్లూరులోని అయ్యన్న చెరువు కాలనీ సమీపంలో కార్మికుల కోసం నిర్మిస్తున్న షెడ్ల పనులు, వెలగపూడిలోని సచివాలయం వెనుక కొండవీటి వాగు విస్తరణ పనులను నిలిపేశారు. మొక్కజొన్న తడవ కుండా రైతులు కల్లాలపై టార్పాలిన్ పట్టాలు కప్పారు.

రేపటి నుంచి టిజెపిఎస్‌లో ఐసెట్ ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజిలో ఈనెల నెల 9వ తేదీ నుండి డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులకు ఉచిత ఐ సెట్ శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల పి.జి.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అనుభవం కలిగిన అధ్యాపకులతో శిక్షణ, ప్రతిరోజు ప్రాక్టీస్‌టెస్టు, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, రీజనింగ్, ఎనాలటికల్ ఎబిలిటీ, మ్యాథమాటికల్ ఎబిలిటీ, కమ్యూనికేషన్ ఎబిలిటీ, జనరల్ ఇంగ్లీష్ వంటి విషయాలలో శిక్షణ ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. కావున ఆసక్తి ఉన్న డాక్టర్ యు రవి కుమార్ (9701172533), ఎం.శివకొండయ్య (9676674858)ను సంప్రదించాలన్నారు.

ఆర్‌విఆర్ జెసిలో '23' చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న సినిమా కథానాయకుడు తేజ

తొలి చిత్రం మల్లేశంతో ఘన విజయం నమోదు చేసుకొని జాతీయ అవార్డు దక్కించుకున్న ప్రముఖ దర్శకులు రాజ్ రాచకొండ ఆధ్వర్యంలో నూతన కథానాయకుడు రాయపాటి తేజ, నూతన కథానాయకి తన్మయి తారాగణంతో నిర్మించిన '23' సినిమా యూనిట్ సభ్యులు సోమవారం స్థానిక చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిని సందర్శించి చిత్ర అనుభూతులను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసే సినిమా ' 23' అని, ప్రేక్షకులు ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. చిత్రం ఘన విజయం సాధించాలని కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. చిలకలూరిపేట బస్సు దహనం కథాశంగా మరి కొన్ని వాస్తవ సంఘటనలను చూపిస్తూ చిత్ర నిర్మాణం జరిగిందని, నూతన నటీనటులు అద్భుతంగా నటించారని, ఈచిత్రం ప్రేక్షక ఆదరణ పొందుతుందని దర్శకులు రాజ్ పేర్కొన్నారు. హీరో తేజ మాట్లాడుతూ యువత స్వీయ ఆలోచనలతో స్వశక్తిగా ఎదిగి సమాజంలో మంచి పేరు గుర్తింపు తెచ్చుకోవాలని తెలుపుతూ, తనకి ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శకులు రాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాయిప్రియ హ్యాండ్లూమ్ షోరూంను ప్రారంభించిన లోకేష్

ప్రజాశక్తి మంగళగిరి

మంత్రి నారా లోకేష్‌తో నందం అబద్ధయ్య తదితరులు

మంగళగిరిలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి ప్రియ హ్యాండ్లూమ్ షోరూంను సోమవారం విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య ఆధ్వర్యంలో మంగళగిరి తెనాలి రోడ్డు, బాప్టిస్ట్ చర్చి వద్ద జొన్నాదుల శ్రీనివాసరావు, జొన్నాదుల సాయికుమార్ నూతనంగా ఏర్పాటుచేసిన సాయి ప్రియ షోరూమ్‌లో తొలిగా మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేసి చేనేతపట్ల తన అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. అనంతరం నందం అబద్దయ్య మనవడు జొన్నాదుల సాయికుమార్ దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానికీదేవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యులు

లలితాలో ఆరోగ్య పరీక్షలపై 25 శాతం రాయితీ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ పి.వి.రాఘవశర్మ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏప్రిల్ నెలను ఆరోగ్య మాసంగా ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా ఈనెల7 నుండి 30వ తేదీ వరకూ తమ ఆసుపత్రిలో మొత్తం బాడీ స్కాన్‌తోపాటు, అన్ని ఆరోగ్య పరీక్షలపై 25 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. 80శాతం వ్యాధులను అవగాహన ద్వారా నివారించవచ్చని పేర్కొన్నారు. చిన్న వయసు నుంచే మంచి అలవాట్లు, సమయానికి టీకాలు వేయించటం, యుక్త వయస్సులో చెడు అలవాట్లకు దూరంగా ఉండటం, నిత్యవ్యాయామం, ప్రతి సంవత్సరం బీపీ, షుగర్ పరీక్షలు వంటి చేయించుకోవటం అవసరం అన్నారు. లలితా హాస్పిటల్ డీన్, సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్ ప్రమాదాల వల్ల తలకి గాయం కలిగే ప్రమాదాలను గురించి వివరిస్తూ 18 ఏళ్లలోపు పిల్లలకు, లైసెన్స్ లేని వారికి బైక్లు ఇవ్వవద్దని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దని సూచించారు. మెడికల్ సూపరింటెండెంట్, జనరల్ ల్యాపరోస్కోపి సర్జన్ డాక్టర్ ఉమాశంకర్ మాట్లాడుతూ 40 ఏళ్ళ పైబడిన వారు వంశ పారంపర్యంగా వ్యాధుల చరిత్ర ఉన్న వారు ప్రతి సంవత్సరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవటం ద్వారా గుండె జబ్బులు, పక్షవాతం, కిడ్నీ, లివర్, క్యాన్సర్ వంటి వ్యాధులను తొందరగా గుర్తించి నివారించవచ్చన్నారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో ఆర్థోపెడిషియన్ డాక్టర్ శివ రామకృష్ణ, యూరాలజిస్ట్ డాక్టర్ శరణకుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ చంద్రహాస్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజేష్, కార్డియాలజిస్ట్ డాక్టర్ మోహనార్జున్, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అయ్యప్ప, సైక్రియాట్రిస్ట్ డాక్టర్ అజయ్, కంటి వైద్యులు డాక్టర్ శ్రీనివాసపవన్‌కుమార్, రేడియాలజిస్ట్ డాక్టర్ సుష్మ ఆయా విభాగాలకు సంబంధించి ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా సాయి కళ్యాణ చక్రవర్తి

జిల్లాలో పలువురు న్యాయమూర్తుల బదిలీ

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

హైకోర్టు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా న్యాయమూర్తులను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలో గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా బదిలీ చేసింది. ఆయన స్థానంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ చక్రవర్తిని నియమించారు. గుంటూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎ.అనితను విజయవాడలోని ఎంపిలు, ఎమ్మెల్యేల కేసులు విచారించే ప్రత్యేక న్యాయస్థానానికి బదిలీ చేశారు. ఆమె స్థానంలో నెల్లూరు జిల్లా గూడూరు 7వ అదనపు జిల్లా న్యాయమూర్తిగా పనిచేస్తున్న షమీ పర్వీన్ సుల్తానా బేగంను నియమించారు. గుంటూరు కార్మిక న్యాయస్థానం డి.తిరుమల రావును శ్రీకాకుళం లక్ష్మీపేట ఐదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా నియమిస్తూ ఆయన స్థానంలో ఒంగోలులో 3వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి డి.రాములును నియమించారు. వీరంతా ఈనెల 21వ తేదీలోగా వారి స్థానాల్లో జాయిన్ కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రధాన న్యాయమూర్తి సాయి కళ్యాణ చక్రవర్తి...

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన సాయి కళ్యాణ చక్రవర్తి స్వస్థలం శ్రీకాకుళం జిల్లా. భీమవరం, పుత్తూరు, తిరుపతిలో విద్యనభ్యసించారు. న్యాయశాస్త్ర రాజమండ్రి జిఎస్‌కెఎం లా కాలేజిలో అభ్యసించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి ఎల్ఎల్ఎం పట్టా పొందారు. 2002 నుండి న్యాయవాదిగా రాష్ట్ర హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించి, 2013లో జిల్లా న్యాయ మూర్తిగా ఎంపిక అయ్యారు. అనంతరం జిల్లా న్యాయమూర్తిగా నాంపల్లి, మెదక్, రాజమండ్రి, కడప, విజయనగరం జిల్లాల్లో పనిచేశారు. తాజాగా గుంటూరుకు బదిలీపై వస్తున్నారు.

హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా పార్థసారథి

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా గుంటూరు జిల్లా ప్రధాన న్యాయ మూర్తిగా పని చేస్తున్న వైవి ఎస్‌బిజి పార్థసారథి నియమితు లయ్యారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తిగా, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్‌గా మూడేళ్లపాటు బాధ్యతలు నిర్వహించారు. కేసులు పెండెన్సీ తగ్గించటంలో పార్థసారథి విశేష కృషి చేశారు. ఆయన చొరవతో లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న అత్యధిక కేసులు పరిష్కారం అయ్యాయి. రిజిస్ట్రార్ జనరల్‌గా నియమితులైన సందర్భంగా న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 235 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి పిటీషన్‌ను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఇన్చార్జ్ కలెక్టర్ ఎ. భార్గవ్‌తేజ అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇన్చార్జ్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, డీఆర్‌డీ షేక్. ఖాజావలి, స్టెప్ సిఇఓ ఆర్.చంద్రమౌని, ఆర్డీఓ శ్రీనివాస రావు ప్రజల నుండి 235 ఫిర్యాదులను స్వీకరించారు.ఆయా అర్జీలను సంబంధిత జిల్లా అధికారులకు అందచేసి, పరిష్కారానికి ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, డ్వామా , హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు శంకర్, ప్రసాద్ , డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

విభిన్న ప్రతిభావంతులకు పరికరాలు అందజేయాలి..

విభిన్న ప్రతిభావంతులకు అలింకో క్యాంప్‌లు ఏర్పాటు చేసి పరికరాలు అందచేయాలని విభిన్న ప్రతిభావంతుల ఆదరణ సేవా సమితి నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో క్యాంప్‌ల నిర్వహణకు షెడ్యూలు ఇచ్చినా ఎన్నికల కోడ్ వల్ల ఆగిందన్నారు. కావున ఇప్పుడు వెంటనే నిర్వహించి బూట్లు, సైకిళ్లు, కర్రలు ఇతర పరికరాలు అందచేయాలని కోరారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రెండు నోటిఫికేషన్లే ఇచ్చారని, అవి కూడా నామమాత్రంగా భర్తీ చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు దాటినా ఇంత వరకూ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. కావున వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. అలాగే విభిన్న ప్రతిభావంతులకు ఐదు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టించాలని, ఒక కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ విభిన్న ప్రతిభావంతుల వద్దకు వచ్చి వినతిపత్రం స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో వెలుగు శివప్రసాద్, సోగా బ్రహ్మం, జి.లక్ష్మణ్, శ్రీనివాసచౌదరి తదితరులు ఉన్నారు.

చెరువు పోరంబోకు స్థలాన్ని కాపాడాలి..



గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ పరిధిలోని నల్లపాడు చెరువు వాగు పోరంబోకు స్థలం ఆక్రమణపై సమగ్ర విచారణ చేసి, ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు అర్జీ అందచేశారు. గత ప్రభుత్వ హయాంలో చెరువు పోరంబోకు స్థలాన్ని శాలినీ డెవలపర్స్ పేరుతో వెంచర్లు వేసి అమ్ముతున్నారన్నారు. ఆ స్థలం చెరువులో నీరు ఎక్కువైనప్పుడు బయట కు వెళ్లే మార్గమని తెలిపారు. ఆ స్థలం ఆక్రమణకు గురైతే నల్లపాడు ఎస్సీ కాలనీ, హౌసింగ్ బోర్డు ప్రాంతాలు మునిగిపోయే ప్రమాదం ఉందన్నారు. కావున సమగ్ర విచారణ చేసి, ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో షుకూర్ తదితరులున్నారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 48 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్‌లో ప్రజలు ఇస్తున్న అర్జీలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ డి. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్ కమిషనర్ ద్వారా ఫోన్‌లో 21 అర్జీలు స్వీకరించారు. అనంతరం డిసిపి సూరజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో 27 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ.నాగమల్లేశ్వరరావు, సిపి.రాంబాబు, మేనేజర్ బాలాజీబాషా, విభాగాల సూపరింటెండెంట్లు, ఎస్ఎస్‌లు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే బాలుడి మృతి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

బాలుడి భౌతిక కాయాన్ని సందర్శించిన సిపియం నాయకులు

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే స్వర్ణభారతి నగర్‌లో కుక్క దాడిలో 4ఏళ్ల బాలుడు మృతి చెందాడని సిపియం నాయకులు విమర్శించారు. కుక్క దాడిలో మృతి చెందిన బాలుడి కుటుంబాన్ని సిపియం నాయకులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే శాసనసభ సాక్షిగా కుక్కల బెడదను నివారించాలని వేడుకున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి చర్యలు లేవన్నారు. ఈ నిర్లక్ష్యం కారణంగానే ఓ పసిబిడ్డ ప్రాణం పోయిందన్నారు. దీనికి ప్రభుత్వం, స్థానిక అధికారులు పూర్తి బాధ్యత వహించాలని సిపిఎం జిల్లా, నగర కార్యదర్శులు వై నేతాజి, కె.నళినీకాంత్ డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థలో ఆధిపత్యం కోసం చూపిన శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంలో ఇసుమంతైనా లేదని విమర్శించారు. 2017లో ఇదే స్వర్ణ భారతి నగర్‌లో కుక్క కాటుకు బల్లె చనిపోయారన్నారు. ఇప్పటికైనా నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. మృతి చెందిన బాలుడి కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు పది లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి. ముత్యాలరావు, నాయకులు ఆది నికల్సన్, షేక్ మస్తాన్‌వలి, షేక్.ఖాశింషహీద్, పి.మురళి, ఎండి ముస్తాక్, సిహెచ్ కిన్నెర్ పాల్గొన్నారు.